ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 174

మంగళవారం 24 డిసెంబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## 71 వేల మంది యువతకు జాబ్ లెటర్‌లు ఇచ్చిన ప్రధాని



హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫ రెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 2లో

# అవకాశం ఇచ్చి ప్రోత్సహిస్తే మారతారు..




హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

ఈ ఘటనపై బీజేపీ ఎంపీ డీకే అరుణ స్పందించారు.. అల్లు అర్జున్ ఇంటిపై దాడిని ఖండిస్తున్నానంటూ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో అరెస్ట్ అయిన వారిలో కొడంగల్ ప్రాంతానికి చెందిన వారు నలుగురు ఉన్నారని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. దాడి ఘటనపై తమకు అనుమానాలు ఉన్నాయని హైకోర్టు నుంచి నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను అల్లు అర్జున్ పొందారు.ఊహించని పరిణామాలు.. అల్లు అర్జున్ ఎపిసోడ్‌లో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను నిందితుడిగా పేర్కొంటూ అరెస్ట్ చేసి మరుసటి రోజు విడుదల చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నారు. సంధ్యా థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ నిర్లక్ష్యం ఉందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లాడారు. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ లేవనెత్తిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానమిచ్చారు. అక్కడ చోటు చేసుకున్న ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందిందని, ఆమె కుమారుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని రేవంత్ తెలిపారు. ఈ విషయం జరిగిన తర్వాత పోలీసులు వచ్చి అల్లు అర్జున్‌ను వెంటనే థియేటర్ నుంచి పంపించేలా చర్యలు తీసుకున్నారని.. కానీ అల్లు అర్జున్ మాత్రం తాను వెళ్లనని ససేమిరా చెప్పడంతో ఈఘటనలో మరో మలుపు తిరిగింది.






హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

నేటి నుంచి ట్రాన్స్ జెండర్లు దేశంలో ఎక్కడా లేని విధంగా శిక్షణ ఇచ్చి ట్రాన్స్ జెండర్లకు ఉద్యోగాలు కల్పించిన తెలంగాణ ప్రభుత్వం. శారీరక మార్పుల కారణంగా ట్రాన్స్ జెండర్లను కుటుంబ సభ్యులు, సమాజం చిన్నచూపు చూస్తోంది. దీంతో వారు కూడా మనుషులేనని.. వారికి తగిన అవకాశం కల్పిస్తే వారు కూడా ప్రతిభ చూపుతారని తెలంగాణ ప్రభుత్వం కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టింది. దేశంలో ఎక్కడా లేని విధంగా ట్రాన్స్‌జెండర్లకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించామని, అంకిత భావంతో పనిచేస్తే రానున్న రోజుల్లో ఇతర శాఖల్లో ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంటుందని సిపి సివి ఆనంద్ అన్నారు.ఈ ప్రయోగం విజయవంతమైతే దేశంలోని వివిధ రాష్ట్రాలు కూడా ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలిస్తాయని చెబుతున్నారు. ఇప్పటి వరకూ ట్రాన్స్జెండర్లు పెళ్లిళ్లలో, దుకాణాల వద్ద డబ్బులు డిమాండ్ చేయడం, వ్యభిచారం చేయడం గమనించామని, వారికి సరైన అవకాశాలు లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. గౌరవప్రదంగా సంపాదించుకునే అవకాశం కల్పిస్తే వారు మారుతారని భావించిన సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. సమాజంలో వారు గౌరవ ప్రదంగా జీవించే విధంగా ప్రత్యేకంగా జీవో తెచ్చారని సిపి అన్నారు. ముందుగా ట్రాఫిక్ విభాగంలో హోంగార్డు స్థాయిలో వీరి సేవలను వినియోగించుకుంటున్నామని చెప్పిన సిపి ఆనంద్ శిక్షణ పూర్తి చేసుకున్న ట్రాన్స్ జెండర్లను విధులు కేటాయించినట్లు తెలిపారు.

## వరంగల్‌లో నవోదయ విద్యాలయం



హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఇవాళ(సోమవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలి... మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, 2లో

## సినిమా ఇండస్ట్రీ ఎక్కడికి వెళ్లదు..

అల్లు అర్జున్ కోర్టును ఆశ్రయించడంతో.. అతడి బెయిల్ వచ్చింది. ఇక అసెంబ్లీలో పుష్ప 2 ప్రీ రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాట అంశంపై అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు.



2

## రేవంత్ సీఎం కావడానికి కారణమిదే..

వరంగల్ :- రోమింగ్ న్యూస్

మాజీ సీఎం కేసీఆర్ నిర్మించ తలపెట్టిన 24 అంతస్తుల ఎంజీఎం ఆస్పత్రిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్షం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. 2023 2లో



## వారంలోగా మ్యాప్‌లు సమర్పించాలి..

2

## షేక్ హసీనాను అప్పగించండి..

### భారత్‌కు లేఖ రాసిన బంగ్లాదేశ్




న్యూఢిల్లీ - రోమింగ్ న్యూస్

మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని ఇవాళ బంగ్లాదేశ్( తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖను రాసింది. 77 ఏళ్ల హసీనా.. గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు. ఢాకాకు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్.. షేక్ హసీనాతో పాటు ఆమె మంత్రులకు, సలహాదారులకు, మాజీ మిలిటరీ అధికారులకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.హసీనా ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు ఆ లేఖలో ఆరోపించారు. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఆమెను ఢాకాకు పంపాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు.హసీనా అప్పగింతకు చెందిన లేఖను ఢాకాలో ఉన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించినట్లు హోం అడ్వైజర్ జహంగిర్ ఆలమ్ తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
24 డిసెంబర్ 2024



# వరంగల్‌లో నవోదయ విద్యాలయం

మొదటిపేజీ తరువాయి

ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(సోమవారం) పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు.

# సినిమా ఇండస్ట్రీ ఎక్కడికి వెళ్లదు..

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

టాలీవుడ్ చిత్ర పరిశ్రమ ఎక్కడికి వెళ్లడం లేదని హైదరాబాద్‌లోనే ఉంటుందని తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై వస్తున్న పుకార్లను ఎవరు నమ్మవద్దని ఆయన సూచించారు.పుష్ప 2 చిత్రం ప్రీ రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్‌ను.. ఆ చిత్ర నిర్మాత యెర్నేనీ నవీన్‌తో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు రూ. 50 లక్షల చెక్కును నిర్మాత యెర్నేనీ నవీన్ అందజేశారు.అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పుష్ప 2 చిత్రం ప్రీ రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనను రాజకీయం చేయవద్దని.. సినిమా హీరోల నివాసంపై దాడులు చేయవద్దని ప్రజలకు సూచించారు. ఎవరిపైనా అయినా దాడులు చేస్తే.. చట్టం ఊరుకోదన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. శ్రీతేజ్ పరిస్థితి అంతంత మాత్రంగా ఉందని... దేవుడి దయ వల్ల త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు.డిసెంబర్ 5వ తేదీన పుష్ప 2 చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే డిసెంబర్ 4వ తేదీ రాత్రి హైదరాబాద్ మహానగరంలోని క్రాస్ రోడ్స్‌లోని
సంధ్య థియేటర్‌లో ప్రీ రిలీజ్‌లో భాగంగా ఈ సినిమాను ప్రదర్శించారు. ఈ సినిమాను అభిమానులతో వీక్షించేందుకు హీరో, హీరోయిన్లు అల్లు అర్జున్, రష్మిక థియేటర్‌కు వచ్చారు. ఆ క్రమంలో భారీగా అభిమానులు అక్కడికి చేరుకోవడంతో.. తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు.అనంతరం చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో అల్లు అర్జున్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి చంచల్ గూడ జైలుకు తరలించారు. ఆ క్రమంలో అల్లు అర్జున్ కోర్టును ఆశ్రయించడంలో.. అతడి బెయిల్ వచ్చింది. ఇక అసెంబ్లీలో పుష్ప 2 ప్రీ రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాట అంశంపై అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన పరిణామాలను సభా వేదికగా ఆయన వివరించారు. దీనిపై అల్లు అర్జున్ స్పందించారు. ఈ నేపథ్యంలో పోలీసులు రంగంలోకి దిగి.. ఆ రోజు జరిగిన పరిణామాలను వివరించారు. దీంతో ఈ వ్యవహారం మరింత వేడెక్కింది. మరోవైపు రేవతి మృతికి కారణమంటూ అల్లు అర్జున్ నివాసంపై ఓయూ జేఏసీ దాడి చేసింది.

# వారంలోగా మ్యాప్‌లు సమర్పించాలి..

## హైడ్రా కమషనర్ ఏవీ రంగనాథ్..

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

హైదరాబాద్ నగరంలో చెరు వుల ఆక్రమణ, ప్రభు త్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు తొలగించేం దుకు చర్యలు తీసుకుంటోం ది హైడ్రా. ఈ నేపథ్యంలో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి హైడ్రాక ఫిర్యాదులు వెల్లువుతున్నాయి. వాటి ఆధారంగా ఎక్కడెక్కడ చెరువుల ఆక్రమణకు గురయ్యాయో పరిశీలిస్తోంది హైడ్రా బృందం. అందులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డుకు (ఓఆర్ఆర్) ఆనుకుని ఉన్న పలు చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్. చెరువుల ఆక్రమణతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా విచారించారు. ఓఆర్ఆర్ సమీపంలో పలు చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్. చెరువులలో మట్టిపోయడం, వరద కాలువల్న కనిపించకుండా నిర్మాణాలు చేపట్టడం, తౌతాని కుంట, భగీరథమ్మ చెరువుకు వెళ్లే కాలువ లింకు తెగటంతో ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్నట్టు స్థానికులు ఫిర్యాదు చేయడంతో తనిఖీ చేపట్టారు. నానక్‌రామ్‌గూడకు సమీపంలోని తౌతానికుంట, భగీరథమ్మ చెరువు, నార్సింగిలోని నెక్నాంపూర్ చెరువులు ఆక్రమణకు గురవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా చెరువుల్లోకి వరద నీరు చేరకుండా కాలువలను మళ్లించడం, మూసివేయడంపై విచారణకు ఆదేశించారు.చెరువులను పరిశీలించేందుకు వచ్చిన హైడ్రా కమిషనర్‌కు పలువులు స్థానికులు తమ సమస్యలు వినిపించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఖాళీస్థలం నుంచి వర్షపు నీరు వెళ్లే రహదారులు మూసుకుపోవడంతో సమీపంలో ఉన్న అపార్టుమెంట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. వరదనీరు తౌతాని కుంట ద్వారా భగీరథమ్మ చెరువుకు చేరేలా చేసి ఇబ్బంది తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కొందరు చెరువులకు ఆనుకుని ఉన్న తమ స్థలాలను కాపాడాలని కోరగా.. పూర్తి వివరాలు హైడ్రాకు సమర్పిస్తే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.

# 71 వేల మంది యువతకు జాబ్ లెటర్‌లు ఇచ్చిన ప్రధాని

మొదటిపేజీ తరువాయి

మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. ప్రధాని మాట్లాడుతూ భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు.ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే.. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సహనం కోల్పోయా..

## క్షమించండి: సీవీ ఆనంద్ పోస్ట్

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్



జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలకు గానూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ) సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను సహనం కోల్పోయానని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా క్షమాపణలు చెబుతూ ట్వీట్ పెట్టారు.సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై నిజనిజాలను వెల్లడించేందుకు ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రోజు థియేటర్ వద్ద ఏం జరిగిందో తెలిపే వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతు ఇస్తోందంటూ వ్యాఖ్యానించారు. సీపీ వ్యాఖ్యలను జర్నలిస్టులు తీవ్రంగా తప్పుబట్టారు.
ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనం కోల్పోయినట్లు వివరణ ఇచ్చారు. ఆ సమయంలో తాను కాస్త సంయమనం పాటించాల్సింది అన్నారు. తాను చేసింది పొరపాటుగా గుర్తించి.. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటన్నట్లు తెలిపారు. ఈ మేరకు క్షమాపణలు చెప్పారు. సీపీ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.




# ప్రముఖ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూత

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

ప్రముఖ దర్శకుడు శ్యామ్ బెనగల్(90) కన్నుమూశారు. శ్యామ్ బెనగల్ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు ధ్రువీకరించారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు సమాచారం. 1934లో హైదరాబాద్ స్టేట్‌లోని తిరుమలగిరిలో శ్యామ్ బెనగల్ జన్మించారు. పద్మ శ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే, ఏఎన్ఆర్ జాతీయ అవార్డులను శ్యామ్ బెనగల్ అందుకున్నారు.
సికింద్రాబాద్ ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ చదివారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ ఎకనామిక్స్ పట్టా పొందారు. సామాజిక సమస్యలు, ఆర్థిక అసమానతలపై ఆయన సినిమాలు రూపొందించారు. ఎనిమిది సార్లు జాతీయ అవార్డులు అందుకున్నారు. శ్యామ్ బెనగల్‌కు పేరు తెచ్చిన సినిమాలు.. అంకూర్(1974), నిషాంత్ (1975), మంతన్(1976), భూమిక(1977), జునూన్(1978). ఇక జబర్దస్త్ డాక్యుమెంటరీని రూపొందించారు. పద్మశ్రీ(1976), పద్మభూషణ్(1991), దాదాసాహెబ్ ఫాల్కే(2005) అవార్డులు వరించాయి. జాతీయ సినిమా అవార్డులలో శ్యాం బెనగల్ ఏడు సార్లు హిందీలో అత్యుత్తమ సినిమా అవార్డులను అందుకున్నారు.

# సంధ్య థియేటర్ బాధిత కుటుంబానికి..

## మైత్రి మూవీ మేకర్స్ రూ.50లక్షల ఆర్థిక సాయం!

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి మైత్రి మూవీస్ ఆర్థిక సాయం ప్రకటించింది. నిర్మాణ సంస్థ నిర్మాత నవీన్ బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని సోమవారం కలిసి ఆయన చెక్కును అందజేశారు. పుష్ప-2 చిత్రాన్ని నిర్మించిన మైత్రి మూవీస్ తెరకెక్కించిన విషయం తెలిసిందే. పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో నేపథ్యంలో ఈ నెల 4న తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు.ప్రస్తుతం సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్‌రెడ్డి హీరో అల్లు అర్జున్‌తో పాటు సినీ ప్రముఖులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదని.. కనీసం కుటుంబాన్ని సైతం పరామర్శించలేదని ఆయన విమర్శించిన విషయం తెలిసిందే. అయితే, తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని ఆదుకుంటామని అల్లు అర్జున్‌తో పాటు చిత్రబృందం ప్రకటించింది. ఈ క్రమంలోనే మైత్రి మూవీ మేకర్స్ బాధిత కుటుంబానికి రూ.50లక్షల చెక్కును అందజేసింది.

# రేవంత్ సీఎం కావడానికి కారణమిదే..

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ నెలలో ఎలా ఉందో ఇప్పుడు కూడా అదే పరిస్థితి..ఏమాత్రం పురోగతి లేదని అన్నారు. ఏడాది వ్యవధిలో 16 శాతం పనులు పూర్తి చేసే తీరికలేదని చెప్పారు. ఇవాళ(సోమవారం) వరంగల్‌లో హరీష్‌రావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ఉనికి లేకుండా చేస్తానంటున్న రేవంత్ రెడ్డి ఆస్పత్రి నిర్మాణాన్ని ఆపారని మండిపడ్డారు.ఎంజీఎం ఆస్పత్రి నిర్వహణ పూర్తిగా ఫెయిల్ అయిందని చెప్పారు. యుద్ధప్రాతిపదికన ఆస్పత్రి నిర్మాణం పూర్తిచేయాలని.. లేకపోతే పోరాటాలు చేస్తామని అన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులను ఆపడం దద్దమ్మ పని అని విమర్శించారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకడమే రేవంత్ రెడ్డి పని అని ఎద్దేవా చేశారు. ఆస్పత్రి నిర్మాణం ఆపడం ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో ఎంతోమంది సీనియర్లను తొక్కుకుంటూ వచ్చి సీఎం అయ్యారని హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్‌లో పుట్టి.. పెరిగిన నాయకులను తొక్కి సీఎం అయ్యాడని సంచలన ఆరోపణలు చేశారు. ఏ పార్టీలో ఉన్నా తొక్కుడు పదవులు పైన ఎక్కడం ఆయన నైజమని విమర్శించారు. ఎల్లకాలం ఇలాంటి సంస్కృతి సాగాదని హరీష్‌రావు హెచ్చరించారు. రేవంత్ క్రూరమృగాల మధ్య నుంచి వచ్చానని కిరాతకంగా వ్యవహారిస్తున్నారని ధ్వజమెత్తారు. పేదలను, రైతులను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో 41 శాతం క్రైం రెట్ పెరిగిందని గుర్తుచేశారు. ఇది రేవంత్ రెడ్డి సాధించిన ప్రగతి అని విమర్శించారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడమే రేవంత్‌కు తెలిసిన పాలన అని హరీష్‌రావు విమర్శించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
24 డిసెంబర్ 2024



# సేవలో లభించే సంతృప్తి వెలకట్టలేము

## చెన్నూరు క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు బ్లాంకెట్ల వితరణ





**పాలకుర్తి, డిసెంబర్ 23 (రోమింగ్ న్యూస్):**
అవసరార్థులకు సేవ చేయడంలో లభించే సంతృప్తి వెలకట్టలేమని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు అన్నారు. సోమవారం ఉదయం పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో లయన్స్ క్లబ్ చెన్నూరు ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాంకెట్ల వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్లబ్ అధ్యక్షుడు కారుపోతుల వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్ రెడ్డి బంధువైన విశ్రాంత అధ్యాపకులు కే. ఇంద్రసేనారెడ్డి దాతృత్వంతో వితరణ చేసిన బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ తన దాతృత్వం తో అవసరార్తులైన వృద్ధులకు సేవ చేసే అవకాశం లభించడం అదృష్టం అని అన్నారు. తనకు ఈ అవకాశము కల్పించిన చెన్నూరు క్లబ్ సభ్యులు, రీజియన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి అభినందనీయులని అన్నారు. రీజియన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ చార్టర్ అధ్యక్షుడు వేణు ఆద్వర్యంలో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని త్వరలో మెగా ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. చలికాలంలో వృద్ధులకు కావలసిన నాణ్యత గల బ్లాంకెట్స్ వితరణ చేయడం పట్ల గ్రామపెద్దలు లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. జోన్ చైర్మన్ బజ్జురి వేణుగోపాల్, క్లబ్ కార్యదర్శి కారుపోతుల వెంకటయ్య, కోశాధికారి పి. రమేశ్, సభ్యులు బి. మహేందర్, ఎం. హరీష్, జి. వాసు, బి. శ్రీనివాస్, డి. గణేష్, ఎన్. ప్రభాకర్, పి. వెంకన్న, పి. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి నుంచి ఈఫోన్ల లో వాట్సప్ సేవలు బంద్... జాబితా ఇదే



**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:**
యూజర్లకు కొత్త తరహా ఫీచర్లను అందించడంతో పాటు భద్రతాపరంగానూ వాట్సప్ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ఉంటుంది. యాప్ లో బగ్స్ ఉంటే సరిచేయడంతో పాటు లేటెస్ట్ సాంకేతికత అందుకోలేని పాత ఫోన్లకు తన సపోర్ట్ను నిలిపివేస్తూ ఉంటుంది. కొత్త ఏడాదిలోనూ కొన్ని ఫోన్లకు వాట్సప్ సేవలు నిలిచి పోనున్నాయి. ఇప్పటికీ యూజర్లు ఆ ఫోన్లు వాడుతుంటే కొత్త ఫోన్లకు అప్ గ్రేడ్ అవ్వాల్సి ఉంటుంది. దాదాపు 9–10 ఏళ్ల క్రితం తీసుకొచ్చిన ఆండ్రాయిడ్ కిట్క్యాట్ ఓఎస్ లో పనిచేస్తున్న ఫోన్లకు జనవరి 1 నుంచి వాట్సప్ తన సేవలను నిలిపివేయనుంది. ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్లు వాట్సప్ వేదికగానూ మోసాలకు పాల్పడుతున్న వేళ.. పాత ఫోన్లలో వాట్సప్ వాడకం శ్రేయస్కరం కాదు. ఈ క్రమంలోనే ఆయా ఫోన్లకు వాట్సప్ తన సపోర్ట్ నిలిపివేయనుంది. ఐఓఎస్ 15.1, అంతకంటే పాత వెర్షన్లు వాడుతున్న ఐఫోన్లకూ తన సపోర్ట్ నిలిపివేస్తున్నట్లు వాట్సప్ తెలిపింది. ఒకవేళ ఎవరైనా ఇప్పటికీ పాత ఐఫోన్ 5ఎస్, ఐఫోన్ 6, ఐఫోన్ 6 ప్లస్ ఫోన్లు వాడుతుంటే వారు కూడా కొత్త ఫోన్ లకు అప్ గ్రేడ్ అవ్వాల్సి ఉంటుంది. ఐఫోన్ యూజర్లకు మే 5 వరకు గడువు ఉంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్, మోటో జీ, హెచ్‌ఎసీ వన్‌ఎక్స్, హెచ్‌ఎసీ వన్ ఎక్స్‌ం, హెచ్‌ఎసీ డిజైర్ 500, హెచ్‌ఎసీ డిజైర్ 601, శాంసంగ్ గెలాక్సీ నోట్2, శాంసంగ్ గెలాక్సీ ఎస్4 మినీ, మోటో రేజర్ హెచ్డ్, మోటో ఈ 2014, ఎలీ ఆప్టిమస్ జీ, ఎలీ నెక్సస్ 4, ఎలీ జీ2 మినీ, ఎలీజీ ఎల్ 90, సోనీ ఎక్స్పీరియా జడ్, సోనీ ఎక్స్పీరియా ఎస్పీ, సోనీ ఎక్స్ పీరియా టీ, సోనీ ఎక్స్పీరియా వి తదితర ఫోన్లు ఉన్నాయి. దాదాపు పదేళ్ల క్రితం వచ్చిన ఈ ఫోన్లు ఇప్పటికీ వాడుతుండడం అరుదు. ఒకవేళ ఎవరైనా వాడుతుంటే మాత్రం వాట్సప్ సేవల కోసం కొత్త ఏడాదిలో కొత్త ఫోన్కు మారాల్సిందే!



# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు అవసరం

## యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**భువనగిరి, రోమింగ్ న్యూస్:**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు .సోమవారం రోజు కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా నిబంధనలకు అనుగుణంగా ప్రదేశాలు ఉండేలా చూడాలన్నారు. రహదారి పక్కన చెత్తను పడేయకుండా చూడాలని, అవి ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉండవని చెప్పారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ శోభారాణి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా మొజం అలీ ఖాన్



**న్యూఢిల్లీ, రోమింగ్ న్యూస్:**
అఖిల భారత అటవీ అధికారుల సమాఖ్య జాతీయ సమావేశం దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో జరిగిన ఈ సమావేశంలో అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.డీ. మోజామ్ అలీ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన పవన్ కుమార్ ( ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గజ్వేల్) దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆజం హుస్సేన్ (మెదక్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్) ఆలిండియా జాయింట్ సెక్రటరీగా, జాకీర్ ( డిప్యూటీ రేంజి ఆఫీసర్ మహబూబ్ నగర్) ఆలిండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికయ్యారు.

# శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**జనగామ, రోమింగ్ న్యూస్:**
విద్యార్థులు శ్రద్ధతో చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారనీ లయన్స్ క్లబ్ జనగామ బి బాయ్స్ అధ్యక్షుడు డా. డి. శివశంకర్ రావు అన్నారు. తమ క్లబ్ ఆద్వర్యంలో నర్మేట మండలం అమ్మాపూర్ గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాటశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్, ఎగ్జామ్ ప్యాడ్స్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తోట రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శివ శంకర్ రావు మాట్లాడుతు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. లయన్స్ క్లబ్ కార్యక్రమాల గురించి వివరిస్తూ ఎక్కడ సేవలు అవసరమో అక్కడ లయన్ చేరుతారు అనే నినాదం స్ఫూర్తి తో మీ పాఠశాలకు రావడం జరిగిందని అది మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు పరీక్షల సమయములో విద్యార్థులు పాటించ వలసిన మెలకువలు గురించి వివరించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బి. బాలభర్ద్వాజ్, కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి కె. అనిల్ కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కన్న శ్రీనివాస్, రాము, ఉపాధ్యాయులు ఎం. అంబదాస్, కె. రమేశ్, పి భాస్కర్, సీహెచ్ మహేందర్, ఎం. రమేశ్, వై. సరళ, ఎం. మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
24 డిసెంబర్ 2024










# ఘనంగా సారంగీ ఫిలిం అవార్డ్స్ 2024 వేడుక

## రవీంద్రభారతిలో తారల తళుకులు -సంబరాన్నంటిన కళా ప్రదర్శనలు




**రవీంద్ర భారతి, రోమింగ్ న్యూస్:**
"సారంగీ ఫిలిం అవార్డ్స్ 2024" అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. సారంగి సంస్థ అధ్యక్షుడు ఖాజా ఆఫ్రిది ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సినీ దర్శకుడు వేణు ఊడుగుల, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, నంది అవార్డు గ్రహీత, సినీ విమర్శకుడు పొన్నం రవి చంద్ర, నిహారిక రెడ్డి, శ్రీవికాస్, హరి ప్రసాద్, జయంత్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. సారంగి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాజా ఆఫ్రీది అధ్యక్షతన జరిగిన సభలో సినీదర్శకుడు వేణు ఉడుగుల మాట్లాడుతూ.. నటీనటుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయం అని చెప్పారు. సారంగి ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొనడం అనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వాలు చేయాల్సిన పని సారంగి సంస్థ చేయడం గొప్ప విషయం అన్నారు. అనంతరం పురస్కార గ్రహీతలను అభినందించారు. మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యంత సంక్లిష్టమైన వృత్తుల్లో ఒకటి రాజకీయం, రెండోది సినిమా అని అన్నారు. ఈ రెండు రంగాలు కూడా ప్రజలతో ముడిపడి ఉన్నవే అన్నారు. మనకు పెద్ద డ్రీమ్ సినిమా.. వేలాది సంవత్సరాల నుంచి నేలపై ఎన్ని కళలున్నా.. సినిమా ఆ కళలపై రారాజుగా నిలిచిందని సాంస్కృతిక శాఖ సంచాల కుడు మామిడి హరికృష్ణ అన్నారు. పొన్నం రవి చంద్ర మాట్లాడుతూ.. సినీ పరిశ్రమలోని ప్రతి విభాగంలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన కళాకారులలు అవార్డులతో ప్రోత్సాహంతో అందించడం అభినందనీయమని, పురస్కార విజేతలకు అభినందనలు తెలిపాడు.

అవార్డు గ్రహీతలు :
- ఉత్తమ నటుడు 2024 - చైతన్య రావు (షరతులు వర్తిస్తాయి)
- ఉత్తమ నటి 2024 - భావన వళపండల్ (సర్కారు నౌకరి)
- ఉత్తమ హాస్య నటుడు 2024 - రచ్చ రవి (ఓం భీమ్ బుష్)
- ఉత్తమ సహాయ నటుడు - మైమ్ మధు (బలగం)
- ఉత్తమ గీత రచయిత - కాసర్ల శ్యామ్ (చంకీలా అంగీ లేసి దసరా)
- ఉత్తమ తొలి సినిమా దర్శకుడు - అక్షర కుమార్ (షరతులు వర్తిస్తాయి)
- ఉత్తమ సినిమాటోగ్రఫీ - శేఖర్ గంగనమోని (సర్కారు నౌకరి)
- ఉత్తమ మహిళా దర్శకురాలు - మంజుల సురోజు (చిన్ని గుండెల్లో )
- ఉత్తమ సినీ రచయిత - సంజయ్ కిషోర్ (సావిత్రి క్లాసిక్స్)
- ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్ మేల్ - రఘురాం (రోటీ కపడా రొమాన్స్)
- ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్ ఫిమేల్ - వీహ (లగ్గం)
- ఉత్తమ సినిమా పిఆరో - హరీష్
- ఉత్తమ ఫిలిం బ్రాండింగ్ - వెంకటేశ్వర్లు

# దిల్సుఖ్‌నగర్ లోటస్ ల్యాప్‌లో మ్యాథమెటిక్స్ డే సెలబ్రేషన్స్




**దిల్సుఖ్‌నగర్ , రోమింగ్ న్యూస్:**
దిల్సుఖ్‌నగర్ లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ లో నేడు జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు విశేషంగా పాల్గొన్నారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులందరూ ఉత్తేజభరితంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆవిష్కరణాత్మక మోడల్స్, తర్కబద్ధమైన ఆలోచనలు, మరియు కాన్సెప్ట్ క్లారిటీ పై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆత్మవిశ్వాసం మరియు గణితంపై ఆసక్తి మరింత పెరిగింది. ఈ వేడుకకు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ ఛైర్మన్ విద్యారత్న డాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యి విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే వైస్ ప్రిన్సిపల్ మాధవి సంఘ్వి గారు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు వారి కృషికి మరియు తల్లిదండ్రులకు వారి అండదండలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతుంది. ఈ వేడుక ద్వారా గణితంపై పిల్లల ప్రేమను పెంచడంలో మరియు సమగ్ర విద్యను అందించడంలో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ తన కట్టుబాటును చాటుకుంది.

# పుష్ప 2 సినిమాపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు

**పోలీసులను కించపరిచే విధంగా ఆఫీసర్ స్విమ్మింగ్ పూల్ లో ఉండగా స్విమ్మింగ్ పూల్ లో ఉచ్చ పోయడంపై విమర్శ -డైరెక్టర్ సుకుమార్ హీరో అల్లు అర్జున్ ప్రొడ్యూసర్లపై చర్యలు తీసుకోవాలి -ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



**మేడిపల్లి, రోమింగ్ న్యూస్:**
మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓ గోవింద్ రెడ్డికి పుష్ప టు సినిమా పైన ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ థియేటర్కు వెళ్లి మరి సినిమా చూశాను సినిమాలో కొన్ని సన్నివేశాలు దారుణంగా ఉన్నాయి పోలీసుల పట్ల చిన్నచూపు చూసే విధంగా గంధపు చెక్కల స్మగ్లర్ పెద్ద హీరోగా స్మగ్లర్ వచ్చి పోలీస్ ఆఫీసర్ కారును ఢీ కొట్టి పోలీస్ ఆఫీసర్ స్విమ్మింగ్ పూల్ లో పడిపోయిన తర్వాత ఏకంగా స్విమ్మింగ్ పూల్ లోనే పుష్ప టు సినిమా హీరో అల్లు అర్జున్ ఉచ్చ పోయడం పోలీసులను చాలా అవమానించడమే దీనిపైన డైరెక్టర్ సుకుమార్ ప్రొడ్యూసర్ మరియు సినిమా హీరో అల్లు అర్జున్ పైన చర్యలు తీసుకోవాలి చట్టరీత్యా ఆ సీన్ కట్ చేయాలి మరి ఎటువంటి సీన్లకు ఇటువంటి సినిమాలకు సెన్సార్ బోర్డు ఎందుకో అనుమతిస్తుంది మరి సెన్సార్ బోర్డులో ఏం జరుగుతుంది ఏం మెసేజ్ ఇస్తున్నారు తెలంగాణ ప్రజలకు మరియు భారతదేశ ప్రజలకు స్మగ్లర్లే హీరోలాగా చూపిస్తే నేటి యువత అదే మార్గంలో చెడు మార్గంలో వెళ్తే ఇది సమాజాన్ని నాశనం చేయడం కాదా. ఇటువంటి సినిమాలను ప్రోత్సహించకుండా మంచి సినిమాలను ప్రోత్సహించి పదిమందికి ఉపయోగపడే సినిమాలను మనం ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉంటది ఇటువంటి సినిమాలు తీసిన దర్శక నిర్మాతలు యాక్టింగ్ చేసిన హీరోల పైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నా అని తీన్మార్ మల్లన్న తెలియజేశారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కట్టడికి చర్యలు తీసుకోవాలి

**దేశ వ్యాప్తంగా ప్రత్యేక విధానం తేవాలి ప్రధాని మోడీకి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి.**



**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:**
సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మహమ్మారిని అడ్డుకోవడంలో రాష్ట్రాలు వైఫల్యం చెందుతున్న నేపథ్యంలో భావితరాల భద్రత కోసం దేశ వ్యాప్తంగా 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కట్టడికి' పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రధాని మోడీకి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. సోమవారం కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ. ..వారం రోజులుగా ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాల సందర్శనలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం కళ్ళకు కట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాలు, పర్యాటక ప్రాంతాలు, దుకాణాలు, వ్యాపార సంస్థలు, సంతలు, గ్రామాల పరిసరాలు... ఒకటేమిటి ప్రతిచోటా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు వీరవిహారం చేస్తున్నాయని , వాటి తాలూకు వ్యర్థాల గుట్టలు ఆయా ప్రాంతాలను దుర్గంధంలో ముంచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక పక్క సింగిల్ యూజ్ ప్లాస్టిక్ భావితరాలకు పెనుముప్పు అని చెబుతూనే ఆ వ్యాపార వర్గాలకు స్థానిక ప్రభుత్వాలే కొమ్ముకాస్తున్నట్లు ఉందని ఆరోపించారు. 2028లో అంతర్జాతీయ పర్యావరణ సదస్సు (కాప్) నిర్వహణకు హామీ ఇచ్చిన మీరు (ప్రధాని ) తరాల ఎదుగుదలకు, మనుగడకు ప్రతిభంధకమైన ఈ ప్లాస్టిక్ గురించి ఉదాసీనత కొనసాగించడం కాప్ సదస్సు నిర్వచనానికి వ్యతిరేకమని ప్రధానికి గుర్తు చేశారు. ఉత్పత్తి కంపెనీలను కట్టడి చేయకుండా... ప్రజల్లో అవగాహన పేరుతో ఏళ్లుగా కొనసాగుతున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ సమాజాన్ని విపత్తుల్లోకి నేడుతోందని రంగయ్య పేర్కొన్నారు. తక్షణమే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా దేశ వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విధించాలని ప్రధానిని కోరారు. డాక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. ...మైక్రాన్ ల కొలమానం లేకుండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచుల నిషేధం చేయగలిగితే దాన్ని ప్రజలు 2028 లో భారత ప్రభుత్వం నిర్వహించే కాప్ -33 సదస్సు సమాయత్త కార్యక్రమంగా భావించి పెద్ద ఎత్తున పర్యావరణ పరిరక్షణకు ముందుకు రాగలరని పేర్కొన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వ చిత్త శుద్ధి ని నిరూపించుకొనేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం చేయాలన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
24 డిసెంబర్ 2024





## అసెంబ్లీని కూడా అబద్దాల వేదికగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మండిపడ్డ హరీశ్‌రావు



**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని కూడా అబద్దాల వేదికగా మార్చింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హనుమకొండలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అంటడు, స్ప్రింక్లర్లు ఇవ్వలేదంటడు, రుణమాఫీ చేయలేదంటడు. మేం రైతులకు ఇవన్నీ ఇవ్వకపోతే రాజీనామా చేస్తా.. మీరు సిద్ధమా భట్టి విక్రమార్క అని ప్రశ్నిస్తే సమాధానం లేదు. బీఆర్ఎస్ రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసిందని అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు. అసెంబ్లీలో నేను లెక్కలతో సహా అప్పుజెప్పిన. బీఆర్ఎస్ చేసింది కేవలం రూ. 4 లక్షల 17 వేల కోట్లే అని, మీరు రూ. 7 లక్షల కోట్ల అప్పు అని అబద్ధాలు చెప్తే లీగల్‌గా చర్యలు తీసుకుంటమని చెప్పానని హరీశ్‌రావు పేర్కొన్నారు. సర్వశిక్ష అభియాన్ 1523 ఉద్యోగాలు మేమే ఇచ్చినం, మీ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటం. చాయ్ తాగినంత సేపట్లో మీ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి, ఇప్పటికీ చేయలేదు ఈ ముఖ్యమంత్రి. అందుకే మీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజల ముందు వారి నిజస్వరూపాన్ని బయట పెట్టాలె. కేసీఆర్ చేసిన పనులన్నీ మీకు అర్ధమవుతున్నయి. అందుకే నిజం నిలకడ మీద తెలుస్తది అన్నరు. ఇవాళ ప్రశ్నిస్తే కేసులు, అడిగితే కేసులు, ప్రజా ప్రభుత్వంలో 7వ గ్యారంటీ పరిస్థితి ఇవాళ రాష్ట్రంలో ఉన్నదా? పాలసీ మ్యాటర్ అడిగితే హౌస్ అరెస్టు, కేసులు పెడుతున్నరు అని హరీశ్‌రావు మండిపడ్డారు. సినీ హీరో అల్లు అర్జున్‌ను అరెస్టు చేసినవు సరే, కొండారెడ్డిపల్లె మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమైన నీ సోదరుడు తిరుపతి రెడ్డిని కూడా అరెస్టు చేయించు. ఎందుకు అరెస్టు చేయించడం లేదు, చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందా? 54 మంది హాస్టల్ విద్యార్థులు మరణిస్తే.. ఇది ప్రజా పాలనా? లగచర్ల రైతులకు బేడీలు వేస్తే.. ఇది ప్రజా పాలనా? సీఎం రేవంత్ రెడ్డీ, నువ్వు మనిషివైతే, మాట మీద నిలబడితే, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించు అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. షేక్ హసీనాను అప్పగించండి.. భారత్‌కు లేఖ రాసిన బంగ్లాదేశ్ %ద్ఘుఅస్త్రశ్రీఖుఽవంష్ట్ర%: మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని ఇవాళ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖను రాసింది. 77 ఏళ్ల హసీనా.. గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు.

## షేక్ హసీనాను అప్పగించండి..

### భారత్‌కు లేఖ రాసిన బంగ్లాదేశ్



న్యూఢిల్లీ: మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని ఇవాళ బంగ్లాదేశ్( తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖను రాసింది. 77 ఏళ్ల హసీనా.. గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు. ఢాకాకు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్.. షేక్ హసీనాతో పాటు ఆమె మంత్రులకు, సలహాదారులకు, మాజీ మిలిటరీ అధికారులకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. హసీనా ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు ఆ లేఖలో ఆరోపించారు. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఆమెను ఢాకాకు పంపాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు. హసీనా అప్పగింతకు చెందిన లేఖను ఢాకాలో ఉన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించినట్లు హోం అడ్వైజర్ జహంగిర్ ఆలమ్ తెలిపారు.

## రండి..! శ్వేత సౌధం పిలుస్తోంది..! సంస్కృతి, చరిత్ర, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోండి! - ప్రధాని మోదీ



కచ్‌లోని రణ్ ఉత్సవ్ అనుభవాన్ని పంచుకుంటూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విశిష్టమైన పండుగలో పాల్గొనవలసిందిగా దేశప్రజలను ఆహ్వానించారు. వైట్ రాన్ అతీంద్రియ సౌందర్యం, గొప్ప సంస్కృతి, చరిత్రను అనుభవించడానికి ప్రధాని మోదీ వ్యక్తిగత ఆహ్వానాన్ని అందించారు. డిసెంబర్ న ప్రారంభమైన ఈ సంవత్సరం రణ్ ఉత్సవ్ 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతాయి. భారతదేశపు పశ్చిమ అంచున ఉన్న రణ్ ఆఫ్ కచ్, దేశ వారసత్వంతో ప్రపంచాన్ని మంత్రముగ్ధులను చేస్తుంది. వైట్ రాన్ మరపురాని అనుభవాన్ని పంచుకుంటూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల రోజుల పండుగకు దేశాన్ని ఆహ్వానించారు. కచ్ వారసత్వాన్ని తెలుసుకునేందుకు, అర్థం చేసుకోవడానికి ఇక్కడ జరుగుతున్న ఉత్సవాలకు రావాలని ప్రధాని మోదీ దేశ ప్రజలను ఆహ్వానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లింక్డ్ఇన్ సైట్‌లో రాసిన తన కథనంలో, వైట్ రాన్ ఆఫ్ కచ్ ఎలా ఆకర్షితులవుతుందో చెప్పారు. శ్వేత ప్రపంచం పిలుస్తోంది అంటూ రాసుకొచ్చారు! ఒక మరపురాని అనుభవం మీ కోసం వేచి ఉంది! రండి, సంస్కృతి, చరిత్ర, ఉత్కంఠభరితమైన ప్రకృతి సౌందర్యం, అద్వితీయమైన సమ్మేళనంలో మునిగిపోండి! అంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ తన కథనంలో ఇలా వ్రాశారు.. భారతదేశానికి పశ్చిమాన ఉన్న కచ్, శక్తివంతమైన వారసత్వంతో మంత్రముగ్దులను చేసే భూమి. కచ్‌లో ఐకానిక్ వైట్ రాన్ ఉంది. ఇది చంద్రకాంతిలో మెరిసిపోయే విశాలమైన ఉప్పు ఎడారి. ఇది మరో ప్రపంచపు అనుభవాన్ని అందిస్తుంది. ఇది గొప్ప కళలు, చేతివృత్తులకు ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా అత్యంత ఆతిథ్యం ఇచ్చే వ్యక్తులకు నిలయం. వారి మూలాల గురించి గుర్తు చేసుకుంటూ గర్విస్తుంది. ప్రపంచంతో కనెక్ట్ అవ్వడానికి ఆసక్తిగా ఎదురు చూస్తోంది అంటూ వెల్లడించారు. రణ్ ఉత్సవ్ ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుంది.

బస చేయడానికి టెంట్ సిటీ కూడా అందుబాటులో ఉంది. ప్రతి సంవత్సరం, కచ్‌లోని స్వచ్ఛమైన మనషుల ఐకానిక్ రణ్ ఉత్సవ్ కోసం తమ తలుపులు తెరుస్తారు అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ప్రాంతం ప్రత్యేకత, ఉత్కంఠభరితమైన అందం, శాశ్వతమైన స్ఫూర్తితో నాలుగు నెలల పాటు జరిగే ఉత్సవం. కచ్‌ని సందర్శించి, రణ్ ఉత్సవ్‌ను ఆస్వాదించమని కష్టపడి పనిచేసే నిపుణులు, కుటుంబ సభ్యులకు వ్యక్తిగత ఆహ్వానాన్ని తెలియజేస్తున్నాను అంటూ ప్రధాని మోదీ రాసుకొచ్చారు. 1, డిసెంబర్ 2024న ప్రారంభమైన ఈ సంవత్సరం రణ్ ఉత్సవ్ 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతుంది. ఈ ఉత్సవ్‌లోని టెంట్ సిటీ మార్చి 2025 వరకు తెరిచి ఉంటుంది.

రణ్ ఉత్సవ్ జీవితకాల అనుభూతిని ఇస్తుందని అందరికీ హామీ ఇస్తున్నానంటూ రాసుకొచ్చిన ప్రధాని, దేరా నగరం వైట్ రాన్ అద్భుతమైన బ్యాక్‌డ్రాప్‌లో సౌకర్యవంతమైన బసను నిర్ధారిస్తుందని అన్నారు. విశ్రాంతి తీసుకోవాల నుకునే వారికి ఇది ఉత్తమమైన ప్రదేశం. చరిత్ర, సంస్కృతికి సంబంధించిన కొత్త అంశాలను కనుగొనాలనుకునే వారికి ఇక్కడ పుష్కలంగా ఉన్నాయన్నారు ప్రధాని. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ (సింధు లోయ నాగరికతతో ముడిపడి ఉంది) ధోలవీర సందర్శనతో మన ప్రాచీన గతంతో కనెక్ట్ అవ్వండి. విజయ్ విలాస్ ప్యాలెస్, కాలా డంగర్ సందర్శించడం ద్వారా ప్రకృతితో మమేకమవుతారు. తెల్ల ఉప్పు మైదానాలతో చుట్టుముట్టబడిన 'రోడ్ టు హెవెన్' భారతదేశంలోని అత్యంత అందమైన రహదారి. ఇది దాదాపు 30 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఖవ్రాను ధోలావిరాను కలుపుతుంది. లఖ్‌పత్ కోటలో అద్భుతమైన సంస్కృతి ప్రతిబింబిస్తుంది. మాతా నో మద్ ఆషాపురా ఆలయంలో ప్రార్థనలు చేయడం ద్వారా ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని పొందవచ్చు. క్రాంతి తీర్థంలోని శ్యామ్‌జీ కృష్ణవర్మ మెమోరియల్‌లో నివాళులర్పించడం ద్వారా మన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారిని స్మరించుకోవచ్చు. ముఖ్యంగా, కచ్ హస్తకళలు ప్రత్యేకమైన ప్రపంచానికి తీసుకెళ్తాయి. ఇక్కడి ప్రతి ఉత్పత్తి ప్రత్యేకమై. కచ్ ప్రజల ప్రతిభను సూచిస్తుంది అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తన లింక్డ్ఇన్ సైట్‌లో పేర్కొన్నారు.

## రైలు టిక్కెట్లపై ఈ 4 సదుపాయాలు ఉచితం.. అవేంటో తెలుసా?




మన భారత రైల్వే శాఖ ప్రయాణికుల కోసం ఎన్నో సదుపాయాను కల్పిస్తోంది. సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండే రైల్వే.. ప్రయాణికుల కోసం ఎన్నో రకాల సేవలను అందిస్తోంది. ఒక టికెట్‌పై వివిధ సదుపాయాలు ఉచితంగా పొందవచ్చనే విషయం మీకు తెలుసా..? మరి మీ టికెట్‌పై నాలుగు ఉచిత సర్వీసులను పొందవచ్చు. అవేంటో తెలుసుకుందాం.. రైలులో ప్రయాణించేటప్పుడు భారతీయ రైల్వే అనేక సౌకర్యాలను అందిస్తుంది. దీని గురించి చాలా మంది ప్రయాణికులకు తెలియదు. రైలు టిక్కెట్‌తో మీరు అనేక ఉచిత సౌకర్యాలను పొందవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. భారతీయ రైల్వే స్టేషన్‌లో ఆహారం నుండి ప్రయాణికుల కోసం ఏర్పాట్లు చేస్తుంది. అయితే వివిధ కేటగిరీల్లో ప్రయాణించే ప్రయాణికులు వివిధ రకాల సౌకర్యాలను పొందుతారు. ఈ సౌకర్యాల గురించి తెలుసుకుందాం. భారతీయ రైల్వేలోని కోచ్‌లలో నిద్రించడానికి ప్రయాణికులకు ఉచిత బెడ్‌రోల్స్ అందించబడతాయి. ఇందులో దుప్పటి, దిండు, రెండు బెడ్‌షీట్లు, టవల్ ఉన్నాయి. అయితే గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో బెడ్‌రోల్ కోసం రూ.25 చెల్లించాలి. ఇది కాకుండా కొన్ని రైళ్లలో ప్రయాణికులు తమ డిమాండ్‌పై అదనపు ఛార్జీలు చెల్లించడం ద్వారా స్లీపర్ క్లాస్‌లో బెడ్‌రోల్ కూడా పొందవచ్చు. మీరు రైలులో ప్రయాణిస్తున్నప్పుడు అనారోగ్యానికి గురైతే రైల్వే మీకు ఉచితంగా ప్రథమ చికిత్స అందిస్తుంది రైల్వే. పరిస్థితి తీవ్రంగా ఉంటే తదుపరి చికిత్స కోసం కూడా ఏర్పాట్లు చేస్తుంది. వైద్య సదుపాయాల కోసం ప్రయాణికులు రైల్వే ఉద్యోగులు, టికెట్ కలెక్టర్, స్టేషన్ సూపరింటెండెంట్ మొదలైనవారిని సంప్రదించవచ్చు. మీరు రాజధాని, శతాబ్ది వంటి ప్రీమియం రైళ్లలో ప్రయాణిస్తుంటే, మీ రైలు 2 గంటల కంటే ఎక్కువ ఆలస్యం అయితే, మీకు ఉచిత ఆహారాన్ని అందిస్తుంది.

రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు తరచూ ప్లాట్‌ఫారమ్‌పై కూర్చుని కొన్నిసార్లు రైలు కోసం గంటల తరబడి వేచి ఉంటారు. అయితే స్టేషన్‌లో ప్రయాణికులకు వేచి ఉండే గదులు అందుబాటులో ఉన్నాయి. మీరు స్టేషన్‌లోని ఏసీ లేదా నాన్-ఏసీ వెయిటింగ్ హాల్‌లో సౌకర్యవంతంగా వేచి ఉండవచ్చు. దీని కోసం మీరు మీ రైలు టిక్కెట్‌ను చూపించాలి. భారతీయ రైల్వేలోని ప్రధాన స్టేషన్లలో క్లోక్‌రూమ్‌లు, లాకర్ రూమ్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ ప్రయాణికులు తమ లగేజీని సరైన పద్ధతిలో స్టోర్ చేసుకోవచ్చు. అయితే, ఈ సదుపాయాన్ని పొందేందుకు నిర్ణీత రుసుము చెల్లించాలి. అయితే రైలులో ప్రయాణించేటప్పుడు ఒక్కో రైలు, కోచ్‌ని బట్టి ఈ సౌకర్యాలు మారవచ్చు.

## భూతాపం తగ్గించే వజ్రాయుధం అదే.. కానీ దాన్ని ఖర్చెంతో తెలిస్తే ఖంగు తినాల్సిందే..!

ఒకప్పుడు అరుదుగా మాత్రమే సంభవించే వరదలు, ఇతర వాతావరణ వైపరీత్యాలు ఇప్పుడు తరచుగా సంభవిస్తున్నాయి. ఇందుకు పెరిగిపోతున్న భూతాపమే కారణమని శాస్త్రవేత్తలే కాదు, సామాన్యులు కూడా అర్థం చేసుకుంటున్నారు. ఇకపై భూతాపం పెరగకుండా ఉండాలంటే ఏం చేయాలన్న అంశాలపై ప్రపంచ దేశాధినేతలు సదస్సులు పెట్టుకుని మరీ లక్ష్యాలు నిర్దేశించుకుంటున్నారు. ఇంత వరకు ఓకే.. కానీ ఇప్పటికే పెరిగిపోయిన భూతాపం సంగతేంటి? అన్న ప్రశ్న తలెత్తకమానదు. భూమిపై పెరిగిపోయిన ఉష్ణోగ్రతలను తగ్గించడం కోసం పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణులు ఒక మార్గం కనుగొన్నారు. అదే డైమండ్ డస్ట్ (వజ్ర ధూళి). అవును.. కాస్త ఆశ్చర్యంగా ఉన్నా సరే.. ఇదే పర్యావరణానికి, భూమ్మీద జీవరాశులకు హాని కల్గించని ప్రత్యామ్నాయంగా శాస్త్రవేత్తలు చెప్పుకొస్తున్నారు. సౌర కుటుంబంలో ఏ గ్రహంపై లేని జీవజాలం భూమ్మీద ఉందంటే అందుకు కారణం ఇక్కడ జీవుల మనుగడకు అనువైన వాతావరణం ఉండడమే. అలాంటి వాతావరణాన్ని మానవులు తమ అవసరాల కోసం, స్వార్థం కోసం విధ్వంసం చేస్తూ భూతాపం పెరగడానికి కారణమవుతున్నారు. పారిశ్రామిక విప్లవం తొలినాళ్ల నుంచి భూమి సగటు ఉష్ణోగ్రతలు (భూతాపం) పెరగడం మొదలైంది. దీని భూ ఉపరితల వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. సహజసిద్ధంగా ఏర్పడే తుఫాన్లు, రుతుపవనాల్లోనూ తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఫలితంగా అధిక వర్షాలు, వరదలు, తీవ్రమైన తుఫాన్లు, టోర్నడోలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు కార్చిచ్చులు, హీట్ వేవ్ పరిస్థితులు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. అలాగే వాటి తీవ్రత కూడా నానాటికీ పెరుగుతూ పోతోంది. ఇవి భూమ్మీద తీవ్రమైన విధ్వంసాలను సృష్టిస్తూ భారీగా ఆస్తి, ప్రాణనష్టాలు కల్గిస్తున్నాయి. రుతుపవనాల ఆధారిత భారతదేశంలో వాతావరణ మార్పుల ప్రభావం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మధ్యకాలంలో సంభవించిన వరదలు, తుఫాన్లు.. అవి సృష్టించిన విలయాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకృతి వైపరీత్యాలు ప్రత్యక్షంగా సృష్టించే విధ్వంసానికి తోడు, పరోక్షంగా వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఒక నెల రోజుల పాటు పరిమిత మోతాదులో నమోదు కావాల్సిన వర్షపాతం ఒకట్రెండు రోజుల్లోనే నమోదవుతోంది. ఇంకా చెప్పాలంటే కొన్ని గంటల వ్యవధిలోనే అతి భారీ వర్షాలు కురిసి గతంలో ఎన్నడూ చూడని వరదలకు ఆస్కారమిస్తున్నాయి. లేదంటే తీవ్రమైన కరవు పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ఇది యావత్ మానవాళి ఆహార భద్రతకు పెను ముప్పుగా మారుతోంది. అందుకే 2015లో ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ప్రపంచ దేశాలు సమావేశమై భూమి సగటు ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీలకు మించి పెరగకుండా కట్టడి చేయాలని తీర్మానించుకున్నాయి. మరి ఇది సాధ్యపడిందా అంటే.. ఇప్పటికే 1.5 డిగ్రీలను దాటి భూతాపం పెరిగిపోయిందని తాజాగా శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూ వాతావరణంలో గ్రీన్ హౌజ్ గ్యాసెస్‌గా పేరొందిన కార్బన్ డై ఆక్సైడ్ , మీథేన్ , నైట్రస్ ఆక్సైడ్ వంటి వాయువులు తగు మోతాదులో ఉండడం చాలా అవసరం. లేదంటే ఇతర గ్రహాల మాదిరిగా సూర్యరశ్మి లేని సమయంలో అత్యంత శీతల పరిస్థితి (మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత) ఏర్పడుతుంది. అయితే ఈ వాయువులు ప్రకృతి సహజసిద్ధంగా వాతావరణంలో చేరడాన్ని ఎవరూ నియంత్రించలేరు. కానీ మనిషి రోజువారీ అవసరాల కోసం వీటిని వాతావరణంలోకి యథేచ్ఛగా విడుదల చేయడమే ఇప్పుడు ముప్పు తెచ్చిపెడుతోంది. ఉదాహరణకు కార్బన్ డై ఆక్సైడ్అగ్నిపర్వతాల విస్ఫోటనం, జీవరాశులు, చెట్లు శ్వాసించడం కారణంగా వాతావరణం లోకి వచ్చి చేరుతుంది. అదే సమయంలో అడవుల్లోని పచ్చని చెట్లు జరిపే కిరణ జన్య సంయోగ క్రియ ఆ కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌గా మార్చుతుంది. అలా ప్రకృతి విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్‌ను ప్రకృతే సమతూకం పాటించేలా చేస్తుంది. కానీ మానవాళి కారణంగా విడుదలయ్యే కార్బన్ డై ఆక్సైడ్ మాత్రం మళ్లీ తిరిగి ఆక్సిజన్‌గా మారడం లేదు. ఎందుకంటే ఆక్సిజన్‌గా మార్చాల్సిన చెట్లనే మనిషి నరికేసి అడవుల విస్తీర్ణాన్ని ప్రమాదకర స్థాయిలో తగ్గించేశాడు. ఆధునిక యుగంలో కర్బన ఇంధనాలు (పెట్రోల్, డీజిల్, బొగ్గు) మండిస్తూ వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ స్థాయులను మరింత పెంచుతున్నాడు. వీటితో పాటు పరిశ్రమల పొగ గొట్టాల నుంచి విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్‌తో పాటు మరిన్ని రకాల గ్రీన్ హౌజ్ వాయువుల సంగతి తెలిసిందే. వీటి కారణంగానే భూమి సగటు ఉష్ణోగ్రతలు 1850-1900తో పోల్చితే గణనీయంగా పెరిగాయి. పారిస్‌లో జరిగిన సదస్సులో ఈ సగటు ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీలకు మించి పెరగకుండా కట్టడి చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటికే ఆ పరిమితిని దాటి భూతాపం పెరిగిందని తాజా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. అలా పెరగకుండా చేయాలంటే బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల వాడకాన్ని తగ్గించి, వాటి స్థానంలో పునరుత్పాతక



ఇంధన వనరులైన సౌర శక్తి, పవన విద్యుత్తు, జల విద్యుత్తు వంటివాటిని ఉపయోగించాలి. పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలతో నడిచే వాహనాలకు బదులుగా కాలుష్య ఉద్గారాలు వెదజల్లని విద్యుత్ వాహనాలు, హైడ్రోజన్ ఫ్యూయల్ వాహనాలను వినియోగించాలి. కానీ ఇదంతా రాత్రికి రాత్రే జరిగే పని కాదు. అందుకే కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రణాళికబద్ధంగా కర్బన ఉద్గారాల విడుదలను నియంత్రించాల్సి ఉంటుంది. మరోవైపు కృత్రిమంగా అడవులను పెంచుతూ వాటి విస్తీర్ణాన్ని పెంచడం ద్వారా కొంతమేర కార్బన్ డై ఆక్సైడ్ స్థాయులను తగ్గించవచ్చు. భూగోళంపై సముద్రాల విస్తీర్ణం ఎక్కువ కాబట్టి, సముద్ర జలాల్లో పెరిగే 'ఫైటోప్లాంక్టన్' తరహా స్వయం పోషక కాంపొనెంట్ల పెరుగుదలకు ఆస్కారం కల్గిస్తే.. అవి చెట్ల మాదిరిగా కిరణ జన్య సంయోగ క్రియ జరిపి వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను భారీ స్థాయిలో గ్రహించి ఆక్సీజన్‌గా మార్చుతాయి. భూ వాతావరణంలో ఉన్న కార్బన్ డై ఆక్సైడ్‌ను ఆధునిక పద్ధతుల్లో సేకరించి.. వాతావరణంలోకి తిరిగి కలవకుండా ఇతర అవసరాల కోసం వినియోగించడం లేదా భారీగా నిల్వ చేయడం వంటివి కూడా శాస్త్రవేత్తలు సూచించే ప్రత్యామ్నాయాల్లో ఉన్నాయి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
24 డిసెంబర్ 2024









## భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన తగ్గపోరు మ్యాచ్ వేదిక దాదాపు ఖరారైంది. పీసీబీ, యూఏఈ క్రికెట్ బోర్డు మధ్య జరిగిన సమావేశం అనంతరం యూఏఈలో ఆడాలని నిర్ణయం తీసుకున్నారు.

ఎట్టకేలకు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 2025) హైబ్రిడ్ మోడల్‌కు ప్లేస్ దాదాపు ఖరారు చేయబడింది. ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఐసీసీకి తెలియజేసింది. ఈ క్రమంలో టీమ్ ఇండియా మ్యాచ ్లకు పీసీబీ యూఏఈని ఎంపిక చేసింది. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ షేక్ ముబారక్ అల్ నహ్యాన్‌తో పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సమావేశవయ్యారు. ఈ సమావేశం తరువాత యూఏఈ పేరు ఆమోదించబడింది.అయితే దీనిపై ఐసీసీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. మొత్తం మూడు స్టేడియాలు ఉన్నాయి. అయితే ఇందులో అత్యంత ప్రజాదరణ పొందిన స్టేడియం దుబాయ్. ఇక్కడ చాలా మ్యాచ్‌లు జరిగాయి. దుబాయ్‌తో పాటు, అబుదాబి, షార్జా ఎంపిక కూడా ఉంది. కానీ దుబాయ్ స్టేడియం సైజు పరంగా ఈ రెండింటి కంటే పెద్దది. అందుకే దుబాయ్ పేరు దాదాపు ఖరారైంది.తొలి మ్యాచ్ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీ విజేత పాకిస్థాన్ ఫిబ్రవరి 19న కరాచీలో న్యూజిలాండ్‌తో ఈ టోర్నీని ప్రారంభించనుంది. బంగ్లాదేశ్‌తో పాకిస్థాన్ చివరి లీగ్ మ్యాచ్ ఫిబ్రవరి 27న రావల్పిండిలో జరగనుంది. రెండో గ్రూప్‌లో ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా ఉన్నాయి. భారత్‌తో పాటు లాహోర్, కరాచీ, రావల్పిండిలలో రెండు గ్రూపుల మ్యాచ్‌లు జరుగుతాయి. రెండు సెమీ ఫైనల్‌లు మార్చి 4 (రిజర్వ్ డే లేకుండా), మార్చి 5 (రిజర్వ్ డేతో) జరగాల్సి ఉంది. మార్చి 9న జరిగే ఫైనల్‌కు రిజర్వ్ డేను ఉంచారు. భారత్ సెమీఫైనల్‌కు చేరితే తొలి సెమీఫైనల్ యూఏఈలో జరుగుతుంది. ఒకవేళ భారత్ క్వాలిఫై కాకపోతే ఈ మ్యాచ్ పాకిస్థాన్‌లో జరగనుంది. ఫైనల్ లాహోర్‌లో జరగాల్సి ఉంది. అయితే భారత్ ఫైనల్‌కు చేరుకుంటే యూఏఈలో నిర్వహించాలనే నిబంధన ఉంది.పాకిస్థాన్ కూడా భారత్‌కు... ఈ హైబ్రిడ్ మోడల్ అన్ని సంబంధిత పార్టీల మధ్య ఒప్పందం తర్వాత నిర్ణయించబడింది. ఈ ఒప్పందం ప్రకారం 2027 వరకు భారతదేశం నిర్వహించే %×జజ% ఈవెంట్‌లలో పాకిస్తాన్ మ్యాచ్‌లు కూడా తటస్థ వేదికలలో ఆడబడతాయి. అన్ని సందర్భాల్లో సెమీ-ఫైనల్, ఫైనల్స్ వంటి నాకౌట్ గేమ్‌లు కూడా తటస్థ వేదికలలో నిర్వహించబడతాయి. ఈ ఒప్పందం ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ప్రారంభమవుతుంది. ఇది 2025లో భారత్‌లో జరగనున్న మహిళల వన్డే ప్రపంచకప్‌కు, 2026లో భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న పురుషుల టీ20 ప్రపంచకప్‌కు కూడా వర్తిస్తుంది.

## రోహిత్, ఆకాశ్‌లకు గాయాలు



ఆస్ట్రేలి యాతో నాలుగో టెస్టుకు భారత జట్టు సన్నాహకాలను ముమ్మరం చేసింది. అయితే ఆదివారం నెట్స్‌లో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు పేసర్ ఆకాశ్ దీప్ గాయం బారినపడడం ఆందోళన కలిగిస్తోంది...రోహిత్, ఆకాశ్‌లకు గాయాలు.. మెల్‌బోర్న్: ఆస్ట్రేలి యాతో నాలుగో టెస్టుకు భారత జట్టు సన్నాహకాలను ముమ్మరం చేసింది. అయితే ఆదివారం నెట్స్‌లో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు పేసర్ ఆకాశ్ దీప్ గాయం బారినపడడం ఆందోళన కలిగిస్తోంది. ఎంసీజీలోని అవుట్‌డోర్ ప్రాక్టీస్ ఎరీనాలో జట్టు ఆదివారం నెట్స్‌లో గడిపింది. అయితే త్రోడౌన్స్ ఎదుర్కొనేటప్పుడు రోహిత్ ఎడమ మోకాలికి బంతి బలంగా తాకింది. అసౌకర్యంగానే అతను బ్యాటింగ్ కొనసాగించినా కాసేపటికి ఫిజియో వచ్చి చికిత్స చేశాడు. ఆ తర్వాత మోకాలిపై ఐస్ ప్యాక్ ఉంచి విశ్రాంతి తీసుకున్నాడు. అటు ఆకాశ్ చేతికి గాయమైంది. అయితే ట్రైనింగ్‌లో ఇలాంటి గాయాలు మామూలేనని, ఇందులో ఆందోళనపడాల్సిన అవసరం లేదని ఆకాశ్ తెలిపాడు. మరోవైపు ఆరో నెంబర్ బ్యాటర్‌గా రోహిత్ వ్యూహం మార్చి దూకుడుగా ఆడాలని మాజీ కోచ్ రవిశాస్త్రి సూచించాడు.

### ఏడాది తర్వాత మళ్లీ వన్డేల్లోకి రూట్

వచ్చే ఏడాది జరిగే చాంపియన్స్ ట్రోఫీలో వెటరన్ బ్యాటర్ జో రూట్ బరిలోకి దిగనున్నాడు. ఏడాది తర్వాత తను వన్డేల్లో ఆడబోతుండడం విశేషం. ఈ మెగా టోర్నీతో పాటు...ఏడాది తర్వాత మళ్లీ వన్డేల్లోకి రూట్‌లండన్: వచ్చే ఏడాది జరిగే చాంపియన్స్ ట్రోఫీలో వెటరన్ బ్యాటర్ జో రూట్ బరిలోకి దిగనున్నాడు. ఏడాది తర్వాత తను వన్డేల్లో ఆడబోతుండడం విశేషం. ఈ మెగా టోర్నీతో పాటు భారత పర్యటనలో జరిగే పరిమిత ఓవర్ల సిరీసల కోసం ఇంగ్లండ్ జట్లను ఆదివారం ప్రకటించారు. 2023 వన్డే వరల్డ్‌కపలో రూట్ విఫలం కావడంతో జట్టుకు దూరమయ్యాడు. ఇక గాయం నుంచి కోలుకుంటున్న బెన్ స్టోక్స్‌కు బెర్త్ దక్కలేదు. భారత పర్యటనలో జట్టు ఐదు టీ20లు, మూడు వన్డేల్లో తలపడనుండగా.. రెండు ఫార్మాట్లకు జోస్ బట్లర్ నేతృత్వం వహించనున్నాడు. టీ20 జట్టులో రూట్ స్థానంలో లెగ్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ ఆడనున్నాడు.

## టీవీ రంగంలో రూ.4,286 కోట్ల ఒప్పందం.. రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా




దిల్లీ: భారత టీవీ వ్యాపారంలో తమకున్న వాటాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం ప్రకటించింది.ఈ మేరకు ఇరు సంస్థల మధ్య 'నిశ్చయాత్మక ఒప్పందం' కుదిరినట్లు వెల్లడించింది. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలిపింది. అలాగే కొన్ని షరతులు కూడా విధించుకున్నట్లు.. వాటికి ఇరు సంస్థలు కట్టుబడితేనే ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది.వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాలను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మరోవైపు రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయదలచిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాతే తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని యూఎస్ ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పారామౌంట్ తమ కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తుందని వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. రిలయన్స్ షేరు గురువారం 0.50 శాతానికి పైగా పెరిగి రూ.2,881 వద్ద ట్రేడవుతోంది.ఇప్పటికే భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన విషయం తెలిసిందే. పలు భాషల్లో 120 టీవీ ఛానళ్లు (కలర్స్, స్టార్ ప్లస్, స్టార్ గోల్డ్ లాంటి వినోద ఛానళ్లుబీ స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్ 18 లాంటి క్రీడా ఛానళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు (జియో సినిమా, హాట్‌స్టార్), దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. 'ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుంద'ని ఇరుసంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ రూ.70,352 కోట్లుగా (8.5 బిలియన్ డాలర్లు) ఉండొచ్చని అంచనా వేసింది. అలాగే సోనీ, నెట్‌ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీపడేందుకు విలీనానంతర సంస్థలో రూ.11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది.




## ఈ పోస్టాఫీసు పథకంతో నెలకు ? 9 వేలు ఆదాయం



కష్టపడి సంపాదించిన సొమ్ముపై ఎంతో కొంత రాబడి అందరూ కోరుకుంటారు. కొందరేమో రిస్క్ చేసి అధిక ఆదాయం వచ్చే పెట్టుబడుల్ని ఆశ్రయిస్తారు.మరికొందరు మాత్రం ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం ఆశిస్తారు. అలాంటి వారికోసం పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ మంచి ఎంపిక. పెట్టుబడికి భద్రత.. స్థిరమైన నెలవారీ ఆదాయం పొందాలనుకొనేవారు ఈ స్కీమ్‌ను పరిశీలించొచ్చు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఉద్యోగ విరమణ తర్వాత నెలవారీ ఖర్చుల కోసం కచ్చితమైన ఆదాయం పొందాలనుకొంటే ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుంది.పోస్టాఫీసు అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒకటి. ఇందులో ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి 5 ఏళ్ల పాటు నెలవారీ ఆదాయం పొందొచ్చు. పెట్టుబడిదారులు డిపాజిట్ చేసిన సొమ్ముకు మార్కెట్‌తో సంబంధం ఉండదు. అంటే మీ డిపాజిట్ సేఫ్ అన్నమాట. స్థిరమైన ఆదాయం అందించే పథకంగా మంచి ప్రజాదరణ పొందింది. ఈ పథకంలో డిపాజిట్ చేయాలనుకుంటే ఈ స్కీమ్ అర్హతలు, వడ్డీ, మెచ్యూరిటీ.. తదితర వివరాలు ఇప్పుడు చూద్దాం..పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఖాతాను ఎవరైనా సరే వ్యక్తిగతంగా, జాయింటుగా (గరిష్ఠగా ముగ్గురు వ్యక్తులు) తెరవొచ్చు. 10 ఏళ్లు నిండిన పిల్లల పేరుపై గార్డియన్ (మైనర్ ఖాతా) ఖాతా తెరవొచ్చు.ఈ పథకంలో కనీసం రూ.1,000 పెట్టుబడిగా పెట్టొచ్చు. సింగిల్ ఖాతాలో గరిష్ఠంగా రూ.9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో అయితే గరిష్ఠంగా రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టొచ్చు.ప్రస్తుతం ఈ పథకంపై 7.4 శాతం వడ్డీ ఇస్తున్నారు. మెచ్యూరిటీ పూర్తయ్యేవరకు ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తారు. ఈ పథకం కింద లభించే వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుందనే విషయం గుర్తుంచుకోవాలి.ఎంఐఎస్ ఖాతా తెరిచిన తర్వాత ఐదేళ్లకు మెచ్యూరిటీ పూర్తవుతుంది. ముందస్తు ఉపసంహరణ చేస్తే నిబంధల ప్రకారం వడ్డీపై కొంత శాతాన్ని మినహాయించి మిగిలిన మొత్తాన్ని తిరిగి ఇస్తారు.ఉదాహరణకు.. మీకు నెలవారీ రూ.5,550 ఆదాయం రావాలనుకుంటే రూ.9 లక్షలు ఎంఐఎస్ స్కీమ్‌లో డిపాజిట్ చేయాలి. ఇక జాయింట్ ఖాతా తెరిచి రూ.15 లక్షలు డిపాజిట్ చేసిన వారికి రూ.9,250 నెలవారీ డబ్బు వస్తుంది. మీ నెలవారీ ఖర్చు, కావాలనుకొనే ఆదాయం ఆధారంగా మదుపు చేయొచ్చు.

## 7 నిమిషాల మీటింగ్ పెట్టి.. లేఆఫ్‌లు ప్రకటించిన ఐబీఎం




టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని తొలగించిన సంస్థలు.. ఇప్పుడు కృత్రిమ మేధని అందిపుచ్చుకునేందుకు మళ్లీ లేఆఫ్ లు మొదలుపెట్టాయి.తాజాగా టెక్ దిగ్గజం ఐబీఎం తమ సంస్థలో కొంతమందికి ఉద్వాసన పలికింది. మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ డివిజన్లలో లేఆఫ్‌లు ప్రకటించింది.అయితే, కేవలం ఏడు నిమిషాల సమావేశంలో ఈ తొలగింపులపై ప్రకటన రావడంతో ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. ఐబీఎం చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ జొనాథన్ అదాషేక్ ఇటీవల సమావేశం నిర్వహించి.. మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లో లేఆఫ్‌లు చేస్తున్నమని ప్రకటించినట్లు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎంతమందిని తొలగించారన్నదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. దీనిపై ఐబీఎం ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు.కాగా.. రానున్న ఏళ్లలో చాలా ఉద్యోగాల స్థానంలో కృతిమ మేధను భర్తీ చేయాలని నిర్ణయించుకున్నట్లు గతేడాది కంపెనీ సీఈఓ అరవింద్ కృష్ణ వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందుకోసం కొత్త నియామకాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. "రానున్న ఐదేళ్లలో కంపెనీలో దాదాపు 30శాతం ఉద్యోగుల స్థానంలో ఏఐని తీసుకురానున్నాం. ఇందుకోసం మానవ వనరుల వంటి విభాగాల్లో నియామకాలను తగ్గించడం లేదా నిలిపివేయడం చేస్తాం" అని ఆయన ప్రకటించారు. ఐబీఎం ఇప్పటికే గతేడాది పలు విభాగాల్లో వేలాది మందిని తొలగించింది.ఐబీఎం సహా పలు ప్రముఖ కంపెనీల్లో ఈ ఏడాది కూడా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. 2024లో ఇప్పటివరకు 200లకు పైగా సంస్థలు దాదాపు 50వేల ఉద్యోగాల కోతలు ప్రకటించినట్లు వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
24 డిసెంబర్ 2024





# పుల్లల నడుమ పూల గుత్తులు..



పాలపొడి డబ్బా, ఖాళీ గాజు సీసాలు వంటివి ఇంట్లో వృథాగా ఉంటే వాటిని అందమైన గృహోపలంకరణలుగా మార్చుకోవచ్చు. కళాత్మకంగా తీర్చిదిద్ది భోజనబల్లకు కొత్తందనాన్ని తీసుకురావొచ్చు.ఎండిన పుల్లలు లేదా వెదురు బద్దలు సేకరించాలి. జిగురు, పురికొస, రంగురంగుల రిబ్బన్లు సిద్ధం చేసుకోవాలి. ఖాళీ సీసాకు బయటివైపు జిగురురాసి, వరుసగా పుల్లలను అంటించి ఆరనివ్వాలి. ఇప్పుడీ సీసాలో మనీప్లాంట్ లేదా ఏదైనా ఇండోర్ మొక్కనుంచి సరిపడా నీరు నింపితే చాలు. గది కిటికీలో ఉంచితే పుల్లలమధ్య మొక్క పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. లేదనుకోండి.. రంగురంగుల కాగితాలు, వస్త్రాలతో పూల గుత్తులను సిద్ధం చేసి సర్దితే చూడటానికి ఫ్లవర్‌వాజ్‌లా మారిపోతుంది. దీన్ని టీపాయి లేదా భోజనబల్ల మధ్యలో ఉంచితే కొత్తగా కనిపిస్తుంది.

# పురుషులు ఈ 5 చిట్కాలు...

## -పాటిస్తే జుట్టు రాలడం మరియు చుండ్రు సమస్య దరిచేరదు..



చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ షైన్‌ను పాడు చేస్తుంది. మీరు జుట్టు దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి. వాటిని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ ప్రకాశాన్ని నాశనం చేస్తుంది. మీరు చలికాలంలో తల దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి.వాటిని విస్మరించడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జుట్టు సంరక్షణ మహిళలకే కాదు పురుషులకు కూడా చాలా అవసరం. చాలా మంది పురుషులు సాధారణంగా తమ జుట్టు ఆరోగ్యం గురించి ఆలోచించరు. పురుషులు తరచుగా జుట్టు సంరక్షణను నిర్లక్ష్యం చేయడానికి ఒక కారణం పొట్టి జుట్టుకు మెయింటెనెన్స్ అవసరం లేదు అనే అపోహ. శీతాకాలంలో జుట్టుకు చాలా శ్రద్ధ మరియు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

**మీ జుట్టుకు నూనె వేయండి :**
చలికాలంలో, మీ చర్మంలాగా మీ తల కూడా పొడిబారుతుంది. ఫలితంగా, జుట్టుకు పోషణ మరియు తేమను అందించడం ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి చాలా ముఖ్యం. నూనె రాయడానికి అత్యంత భావవంతమైన పద్ధతుల్లో ఒకటి. కొద్దిగా కొబ్బరి, ఆలివ్ లేదా బాదం నూనెను మీ తలకు మసాజ్ చేసి, ఒక గంట లేదా రెండు గంటల పాటు అలాగే ఉంచి, ఆపై కడిగే యండి.

**జుట్టును కండిషనింగ్ చేయడం చాలా అవసరం:**
మీ జుట్టును కండిషన్ చేయడం అనేది డ్యామేజ్ కాకుండా రక్షించడానికి దానిపై రక్షిత పొరను ఉంచడం లాంటిది. ఇది మీ జుట్టును తేమగా ఉంచుతుంది. కాబట్టి, మీరు స్నానం చేసిన తర్వాత ఎల్లప్పుడూ కండీషనర్ ఉపయోగించండి.

**అవసరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తినండి**
శీతాకాలపు నెలలలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిర్వహించండి. మీ ఆహారం మీ జుట్టు ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. నీరు త్రాగండి మరియు ఆరోగ్యకరమైన ఆహారం తినండి. జంక్ ఫుడ్, వేయించిన ఆహారాలు మరియు చక్కెర అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మీ మొత్తం ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.
టోపీలు మరియు టోపీలు కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, శీతాకాలపు వాతావరణం నుండి మీ చర్మాన్ని కాపాడతాయి. ఇది చల్లని శీతాకాలపు గాలి, మీ ఆఫీసు లేదా ఇంటిలోని మరియు సూర్యుని హానికరమైన కిరణాల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. కాబట్టి, మీరు బయలుదేరే ముందు, మీ తలకు తప్పనిసరిగా స్కార్ఫ్ లేదా టోపిని ధరించండి.

**రోజూ హెయిర్ జెల్‌లను ఉపయోగించవద్దు.**
మీ జుట్టును స్టైల్ చేయడానికి మీరు ప్రతిరోజూ ఉపయోగించే హెయిర్ జెల్స్ జుట్టుకు హాని కలిగిస్తాయి. హెయిర్ జెల్స్ మీ జుట్టును మరియు వివిధ జుట్టు సమస్యలను కలిగిస్తాయి.

# సాంబ్రాణి ధూపం వేద్దామా..!



'సాంబ్రాణి వాసన బానే ఉంటుంది కానీ.. ఆ పొగను ఎక్కువసేపు భరించలేం..!', 'వ్యక్తిగత అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త వస్తువులు వచ్చేస్తున్నట్లు సాంబ్రాణి కూడా తక్కువ పొగతోనూ మంచిమంచి వాసనల్లోనూ దొరికితే ఎంత బాగుంటుందో..!', 'అసలు ధూపం వేయకుండా ఇల్లు సాంబ్రాణి వాసనతో నిండిపోతే..!'...ఇలా కోరుకునేవారికోసం ఇప్పుడు అది కూడా రకరకాలుగా దొరికేస్తోంది తెలుసా...పసిపిల్లలకు తలస్నానం చేయించాక... వాళ్లకు సాంబ్రాణి పొగను వేస్తుంటారు ఇంట్లోని పెద్దవాళ్లు. ఎందుకూ అంటే... తల వెంటనే ఆరిపోతుందనీ, త్వరగా జలుబు చేయదనీ, ఆ వాసన జుట్టుకు పట్టుకోవడంతోపాటూ వాళ్లు మరో రెండుగంటలు ఎక్కువగా నిద్రపోతారనీ చెబుతుంటారు. అందుకే అమ్మమ్మలూ, నానమ్మల కాలం నుంచీ పిల్లలకు సాంబ్రాణి పొగ వేయడాన్ని ఓ సంప్రదాయంగా పాటిస్తున్నారు. అలాగే పూజగదిలో కాస్త సాంబ్రాణిని వెలిగిస్తే, లేదా అప్పుడప్పుడూ దాంతో ఇల్లంతా ధూపం వస్తే పాజిటివ్ ఎనర్జీ సొంతమై... మానసిక సాంత్వన కలుగుతుందనే నమ్మకమూ ఉంది. వీటన్నింటి కారణంగానే నేటికీ సాంబ్రాణి వాడకం తగ్గకుండా కొనసాగుతోంది. అలాంటి సాంబ్రాణి ఇప్పుడు నేటి అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త రూపాల్లోకి మారిపోయి... కోరుకున్న సువాసనలతో, ఆయుర్వేద సుగుణాలతో, నూనె రూపంలో, ఆగరుబత్తీల తరహాలో, తక్కువ పొగ వచ్చేలా... రకరకాలుగా అందుబాటులో ఉంది.కోరుకున్న సువాసనలో...సాధారణంగా అగరుబత్తీలతో పోలిస్తే సాంబ్రాణి వాసన ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. కానీ తయారీదారులు ఇందులోనూ కొత్త పరిమళాల్ని చేర్చడంతో సాంబ్రాణి కూడా తులసి, పసుపు, జువ్వాది, కర్పూరం, విభూది, గంధం... తదితర వాసనల్లోనూ దొరుకుతోంది. అంతేకాదు- వట్టివేరు, జటమానసీ, కమలాఫలం/నిమ్మతొక్కలు తదితరాలు కలిపిన ఆయుర్వేద సుగుణాలతోనూ అందుబాటులో ఉంది. అలాగే, దీన్నుంచి వచ్చే సువాసన ఎంత బాగున్నా సరే.. కొందరికి పొగ పడకపోవచ్చు. ఇలాంటివారికి పొగ తక్కువగా వచ్చేలా లో స్మోక్ అగరుబత్తీలనూ తీసుకొచ్చారు. ధూప్‌స్టిక్స్ కూడా కేవలం సాంబ్రాణి సువాసనకే పరిమితం కాకుండా లావెండర్, జాస్మిన్, రోజ్ వంటి పూల సువాసనలతో పరిమళిస్తున్నాయి.

## వెనిగర్‌తో శుభ్రం చేయండి

నేల, వంటగట్టు, స్నానాలగది.. ఇలా ఒక్కోదాన్నీ శుభ్రం చేయడానికి ఒక్కో లిక్విడ్ వాడుతుంటాం. వాటిల్లోని రసాయనాలతో ప్రమాదం కదా..బదులుగా వైట్ వెనిగర్ ప్రయత్నించి చూడండి.లి ఒక వంతు నీళ్లకు, రెండు వంతుల వెనిగర్ కలిపి, స్ప్రే బాటిల్‌లో పోయండి. దాంతో అద్దాలు, కిటికీలను తుడిస్తే దుమ్ము, మరకలు పోవడమే కాదు.. మెరుస్తాయి కూడా!లి వంటగట్టు పదే పదే తుడుస్తుంటాం. శుభ్రంగా కనిపించడానికే కాదు.. బ్యాక్టీరియా వగైరా చేరతాయన్న భయమూ దానికి కారణమే. అరగ్లాసు చొప్పున వెనిగర్, నీళ్లు తీసుకుని, దానికి కొన్ని చుక్కల లిక్విడ్ సోప్ కలిపి తుడవండి. మొండి మరకలు పోతాయి. ఇంకా దుర్వాసనలూ, కీటకాల బెడదా ఉండదు. రెండు టేబుల్ స్పూన్ల వెనిగర్‌కి చెంచా ఉప్పు కలిపి వాటర్ ట్యాప్‌లకు పట్టించి, రాత్రంతా వదిలేయాలి. ఉదయాన్నే నీటితో కడిగేస్తే సరి. నీటి మరకలు, వాటిపై పేరుకున్న తుప్పు వంటివన్నీ పోతాయి. స్నానాలగది గోడంతా సబ్బు మరకలతో నిండి, త్వరగా వదలవు. వైట్ వెనిగర్‌కు బేకింగ్ సోడా కలిపి, స్పాంజ్‌తో రుద్దండి. కొద్దిసేపయ్యాక రుద్ది కడిగితే మరకలు మాయం. టాయ్‌లెట్ కొద్దిరోజులకే రంగు మారడం గమనిస్తుంటాం కదా! దానిమీద వెనిగర్‌ని నేరుగా పోసి.. 2, 3 గంటలు వదిలేయండి. తర్వాత



నీటితో రుద్ది కడిగేస్తే సరి. అయితే వెనిగర్ గాఢత పోవడానికి మాత్రం కొంత సమయం పడుతుంది. త్వరగా వదలాలంటే ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్‌ని చల్లడం మేలు. గచ్చు తుడిచాక నేలమీద ఎండిన నీటి మరకలు కనిపిస్తుంటాయి. అరబకెట్ నీళ్లకి పావుకప్పు వెనిగర్ కలిపి తుడిచి చూడండి.



# బీర్బల్ సమయస్ఫూర్తి!

ఒక రోజు అక్బర్ చక్రవర్తి తన ఏకాంత మందిరంలో సేద తీరుతున్నాడు. ఎందుకో పాదుషాకు ఒకింత అసహనంగా చిరాగ్గా అనిపించింది. తనకు కాస్త సాంత్వన కావాలనిపించింది.చక్రవర్తికి వెంటనే బీర్బల్ గుర్తుకు వచ్చాడు. అక్బర్‌కు అలసటగా అనిపించిన అనేక సందర్భాల్లో బీర్బల్ తన హాస్యచతురత, సమయస్ఫూర్తి, తెలివితేటలతో అలరించేవాడు. అందుకే ఇప్పుడు కూడా బీర్బల్‌ను పిలిపించాల్సిందిగా భటులను ఆజ్ఞాపించాడు. చక్రవర్తి ఆదేశం మేరకు వెంటనే బీర్బల్ హాజరయ్యాడు. అనేక విషయాల గురించి అతనితో చర్చించిన తర్వాత అక్బర్ మదిలో ఓ ఆలోచన మెదిలింది. పనిలో పనిగా బీర్బల్ తెలివితేటలకు ఎప్పటిలాగే మరోసారి పరీక్ష పెట్టాలను కున్నాడు. ఆ ఆలోచన వచ్చిన మరుక్షణం 'బీర్బల్.. నీకు వెయ్యి వరహాలు ఇస్తాను... చక్రవర్తినైన నన్ను వెంటనే ఈ గది నుంచి బయటకు పంపగలవా?' అని ప్రశ్నించాడు. 'జహాపనా.. అపచారం.. అపచారం.. మీరు మా చక్రవర్తులు. మిమ్మల్ని గది నుంచి బయటకు పంపలేను.. కానీ ఒకసారి మీరు బయటకు వెళితే మాత్రం కొన్ని క్షణాల్లోనే తిరిగి మిమ్మల్ని లోపలకు తీసుకురాగలను' అన్నాడు. ఆ సమాధానం అక్బర్‌కు చాలా విచిత్రంగా అనిపించింది. బీర్బల్ ఓడిపోయాడు. గెలుపు తనదే అనుకున్నాడు. 'సరే నేను బయటకు వెళ్తాను. ఎలా లోపలకు తీసుకురాగలవో చూస్తాను' అంటూ గదిలోంచి బయటకు వెళ్లాడు. అలా బయటకు వెళ్లిన అక్బర్‌ను ఎంతసేపటికీ లోపలకు పిలవలేదు బీర్బల్. ముందు తాను అడిగినట్లుగానే బీర్బల్ తనను తెలివిగా బయటకు పంపించాడనే విషయం అప్పటికికానీ అక్బర్‌కు అర్థం కాలేదు. బీర్బల్ తెలివితేటలను అభినందిస్తూ.. వెయ్యివరహాలతో పాటు మరెన్నో కానుకలిచ్చి సత్కరించాడు అక్బర్.

# చింతపండు ఐస్‌క్రీం తిన్నారా!





తియ్యని చాక్లెట్- కాస్త పుల్లగానూ వస్తే... చల్లని ఐస్‌క్రీంలో తీపీపులుపూ కలగలిసిపోతే... కమ్మటి జెల్లీ- పుల్లటి రుచిలోనూ ఉంటే... అబ్బ తినకముందే నోట్లో నీళ్లూరిపోవూ...ఇదిగో, అందుకే వచ్చాయి రకరకాల చింతపండు చాక్లెట్లూ ఐస్‌క్రీమ్స్‌లాంటివెన్నో!చింటూ తాతయ్య దగ్గరికి పరుగున వచ్చి ఒక చాక్లెట్ చేతిలో పెట్టాడు. 'నాకెందుకు చాక్లెట్'... అంటూనే దానిమీదున్న పేరు చూసిన తాతయ్య- 'అరెరె చింతపండు చాక్లెట్టా' అంటూ చటుక్కున నోట్లో పెట్టుకున్నాడు. 'భలేగా ఉందే. నా చిన్నప్పుడు చింతపండులో కొంచెం ఉప్పూ, కొంచెం కారమూ కలిపి, పుల్లకు గుచ్చి చప్పరించేవాళ్లం. ఇప్పుడదే రుచితో చాక్లెట్లూ వచ్చాయే' అంటూ ఒకింత ఆశ్చర్యపోయాడు. కానీ అసలు విషయం ఏమిటంటే... ఒక్క చాక్లెట్లేంటీ, రకరకాల స్నాక్సుల్లోనూ చింతపండు కలిసిపోయి సరికొత్త రుచుల్ని అందిస్తోంది. నిజానికి ఇతర పండ్ల మాదిరే చింతపండుతో కూడా మనకు చాలా లాభాలే ఉన్నాయి. పీచు, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్-బి, విటమిన్-సిలతో ఉండే చింతపండు- జీర్ణక్రియను మెరుగుపరచడం లోనూ, రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఎంతో మేలు చేస్తుందట. అందుకే మన ఆహారంలో భాగంగా ఉంటుందిది. ఇటు ఉపయోగంతో పాటు అటు కమ్మనీ పుల్లనీ రుచులతో ఉండే చింతపండును ఇంకాస్త సరికొత్త రుచుల్లో చూపితే ఎలా ఉంటుంది అనుకున్నారో లేదంటే పాతతరం అనుభవించిన చిన్న చిన్న సంతోషాల్ని కొత్తతరానికీ పరిచయం చేయాలను కున్నారో... కారణం ఏదైనాగానీ ఎన్నో వెరైటీల్లోనూ చింతపండు రుచిని తీసుకొచ్చారు. ఇదివరకూ చక్కెర, చింతపండుగుజ్జుతో ఉండే ఇమ్లీ పాప్‌లాంటిదే దొరికితే- ఇప్పుడు తీపీపులుపూ రుచులతో చాక్లెట్లూ, జెల్లీలూ, క్యాండీలూ, కుకీలూ, ఐస్‌క్రీమ్లూ వస్తున్నాయి.ఎన్ని రకాలో...తియ్యగా ఉండే థాయిలాండ్ చింతకాయల్నీ కాస్త పుల్లగా ఉండే మామూలు చింతకాయల్నీ ఉపయోగిస్తూనే వీటన్నింటినీ తయారుచేస్తున్నారట. కొబ్బరిపాలూ, చింతపండును కలిపి 'టామరిండ్ కోకోనట్ మిల్క్ చాక్లెట్'... బెల్లం, ఖర్జూరాలూ, చింత పండు గుజ్జుతో... టామరిండ్ ఫ్రూట్ కట్లీ, జెల్లీలూ, ఫ్రూట్ రోల్స్ చేస్తున్నారు. ఇంకా అరటికాయ, చింతపండుగుజ్జు, కారం, ఉప్పు కలిపి టామరిండ్ బైట్స్, అరటికాయ టామరిండ్ చిప్స్ లాంటివాటినీ మార్కెట్లోకి తెచ్చారు. ఇవే కాదు... చల్లచల్లని ఐస్‌క్రీం- పుల్లని రుచినీ ఇచ్చేలా ఇమ్లీ లిక్జ్, ఐస్‌క్యాండీస్, ఇమ్లీ ఐస్‌క్రీమ్లూ వచ్చాయి. వీటితో పాటు టామరిండ్ తేనె, సాసుల్లాంటివీ ఉన్నాయండోయ్. ఎప్పుడూ ఒకేరకమైన రుచులతో బోర్ కొట్టేస్తుంటే... కట్టామీఠా రుచుల్లో దొరుకుతున్న ఈ చింతపండు పదార్థాల్నీ ఓసారి తిని చూడండి. పిల్లలకేమో కొత్తరుచుల్ని అందిస్తే... పెద్దవాళ్లకేమో చిన్ననాటి తీపి అనుభూతుల్ని గుర్తుకు తెస్తాయి మరి!

# సౌత్ నుంచి పాన్ ఇండియా ఆలస్యం!



మరి ఇంతకాలం పాన్ ఇండియా సినిమా ఎందుకు ఆలస్యం అయిందనే ప్రశ్న నటి సమంత ముందుకు వెళ్లింది. సౌత్ ఇండస్ట్రీ నుంచి రిలీజ్ అయిన తొలి పాన్ ఇండియా సినిమా బాహుబలి రాజమౌళి దర్శకత్వం వహించిన ఈ సినిమాతో పాన్ ఇండియా మార్కెట్ లో బాహుబలి ఓ సంచలనంమైంది. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించిన అతి పెద్ద ఫ్రాంచైజీగా అవతరించింది. సోలోగా చూసుకుంటే? ఆ రికార్డు దంగల్ పేరిట ఉంది. కానీ ాహుబలి-2 మాత్రం దంగల్ వసూళ్లకు దగ్గరకు వెళ్లింది. ఆ లెక్కలో చూస్తే బాక్సాఫీస్ వద్ద రెండవ సినిమాగా రికార్డు అందుకున్నట్లు. ఒకే ఫ్రేమ్ లో చిరు, మహేష్, చరణ్ ఆ తర్వాత కన్నడ నుంచి కేజీఎఫ్ పాన్ ఇండియాలో రికార్డుల మోత మోగించింది. అటుపై కాంతారఆర్ ఆర్ ఆర్ కార్తికేయ-2పుష్పలాంటి చిత్రాలు పాన్ ఇండియాలో సంచలన విజయం సాధించాయి. అప్పటి నుంచి పాన్ ఇండియా అన్నది టాలీవుడ్ లో చాలా కామన్ గా మారిపోయింది. కోలీవుడ్ కి మాత్రం పాన్ ఇండియా ఇంకా తీరని కోరికగానే ఉంది. ఆ విషయంలో టాలీవుడ్ ని పాన్ ఇండియా మార్కెట్ని అందుకోవాలని తంబీలు గట్టి ప్రయత్నాలైతే చేస్తున్నారు. టాక్ ఎలా ఉందంటే? మరి ఇంతకాలం పాన్ ఇండియా సినిమా ఎందుకు ఆలస్యం అయిందనే ప్రశ్న నటి సమంత ముందుకు వెళ్లింది. అందుకు ఆమె ఇచ్చిన సమాధానం ఆమె మాటల్లోనే.. రాజమౌళి తన పాన్ ఇండియా సినిమాలతోనే అక్కడ మార్కెట్లో గేట్లు తెరిచారు. అందరూ పాన్ ఇండియా సినిమాకి ఇంత సమయం ఎందుకు పట్టిందని అడుగు తున్నారు. దీనికి కారణం దక్షిణాదిలో గొప్ప నిర్మాతలున్నా మార్కెటింగ్ పరంగా వారు అంత బలంగా లేకపోవడం వల్లేనని నేను అనుకుంటున్నాను. ఒక భాష నుంచి మరో భాషలోకి సినిమాని తీసుకెళ్లడం అన్నది అంత సులువైన పని కాదు. అందుకోసం చాలా గ్రౌండ్ వర్క్ చేయాల్సి ఉంటుంది. నాకు తెలిసి ఇదొక చైన్ సిస్టమ్ లాంటింది. కంటెంట్ కూడా పాన్ ఇండియాకి కనెక్ట్ అయ్యేలా ఉండాలి. ఇవన్నీ కుదిరినప్పుడే పాన్ ఇండియాలో సినిమా రిలీజ్ కి అవకాశం ఉంటుంది. అందుకు ధైర్యం కూడా చాలా అవసరం%-% అని అంది.

# సత్యదేవ్ పెర్ఫార్మెన్స్ కి విమర్శకుల ప్రశంసలు లభించాయి

టాలీవుడ్ లో టాలెంటెడ్ యాక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటుడు. సత్యదేవ్. టాలీవుడ్ లో టాలెంటెడ్ యాక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటుడు. సత్యదేవ్. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరియర్ స్టార్ట్ చేసిన సత్యదేవ్ 'జ్యోతిలక్ష్మి' సినిమాతో హీరోగా మారాడు. ఆ సినిమా తర్వాత కూడా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చాలా సినిమాలు చేశాడు. అలాగే ప్రతినాయక పాత్రలు కూడా చేసి మెప్పించాడు. క్యారెక్టర్ ఏదైనా దానికి పూర్తిస్థాయిలో న్యాయం చేయడంతో పాటు తనదైన శైలిలో ఆ పాత్రకి వన్నె తేవడం సత్యదేవ్ ప్రత్యేకత.ఒకే ఫ్రేమ్ లో చిరు, మహేష్, చరణ్ అందుకే అతనికి టాలీవుడ్ లో ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. అయితే హీరోగా సత్యదేవ్ కి ఆశించిన స్థాయిలో సక్సెస్ లు లేవు. 2018లో చేసిన 'బ్లఫ్ మాస్టర్' సత్యదేవ్ కి మంచి ఇమేజ్ తీసుకొచ్చింది. అయితే ఈ మూవీ కమర్షియల్ గా సక్సెస్ ను అందుకోలేదు. సత్యదేవ్ పెర్ఫార్మెన్స్ కి విమర్శకుల ప్రశంసలు లభించాయి. తరువాత 'ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' సినిమా డైరెక్ట్ ఓటీటీలో రిలీజ్ అయ్యి విజయం అందుకుంది. 'గువ్వా గోరింకా', 'తిమ్మరుసు', 'స్కైల్యాబ్', 'గుర్తుందా శీతాకాలం', 'కృష్ణమ్మ' లాంటి సినిమాలలో హీరోగా సత్యదేవ్ నటించాడు. వీటిలో ఏది హిట్ కాలేదు. అయితే 'గాడ్ ఫాదర్' సినిమాలో మెగాస్టార్ చిరంజీవికి ప్రతినాయకుడిగా సత్యదేవ్ నటించి మెప్పించాడు. సత్య దేవ్ నటించిన 'జీబ్రా' అనే మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకి వస్తోంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్ లో సత్యదేవ్ బిజీగా ఉన్నారు. దీంతో సక్సెస్ అందుకోవాలని కసితో ఉన్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా సత్యదేవ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.చిన్న సినిమాలకి విడుదలైన రెండు రోజుల తర్వాత రివ్యూలు ఇస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని తెలియజేశారు. సినిమాలకి రివ్యూలు ఇవ్వడం ఒక భాగమని, అయితే రెండు రోజుల తర్వాత రివ్యూలు ఇవ్వడం వలన కొంత వరకు మూవీకి హెల్ప్ అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. చాలా మంది రివ్యూలు చూసి సినిమాలకి వెళ్ళాలా వద్దా అని నిర్ణయించుకుంటున్నారని తెలిపారు. సినిమా రిలీజ్ రోజే నెగిటివ్ రివ్యూలు ఇవ్వడం వలన చిన్న సినిమాలు బాగా నష్టపోతున్నాయని తెలిపారు. సత్యదేవ్ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అలాగే మరోవైపు భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



# బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ..


మరోసారి గేమ్ ఛేంజర్ సినిమాకు గాను స్క్రీన్ షేర్ చేసుకున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆ మూవీ.. ఇప్పుడు రిలీజ్ కు రెడీ అవుతోంది. సంక్రాంతి కానుకగా జనవరి 10వ తేదీన వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించిన గేమ్ ఛేంజర్ మూవీలో తెలుగమ్మాయి అంజలి, ఎస్ జే సూర్య, శ్రీకాంత్, సునీల్ కీలక పాత్రల్లో సందడి చేయనున్నారు. ఇప్పటికే మూవీపై ఆడియన్స్ లో మంచి బజ్ నెలకొనగా.. రోజురోజుకు మేకర్స్ పెంచుతున్నారు. వరుస అప్డేట్స్ తో అలరిస్తున్నారు. సినిమా నుంచి రా మచ్చా, నానా హైరానా, జరగండి సాంగ్స్ ను ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేశారు. చార్ట్ బస్టర్స్ గా నిలిచిన ఆ పాటలు.. మ్యూజిక్ లవర్స్ ను తెగ మెప్పించాయి. రీసెంట్ గా అమెరికాలోని డల్లాస్ లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఫోర్త్ సింగిల్ డోప్ ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం డోప్ సాంగ్.. అందరినీ అలరిస్తూ దూసుకుపోతోంది. అయితే సాంగ్ లో రామ్ చరణ్ తో సమానంగా కియారా స్టెప్పులు వేసి మెప్పించారు. వేరే లెవెల్ లో ఆకట్టుకున్నారు. తన ఎనర్జీ ఏమిటో ప్రూవ్ చేసుకున్నారు. తాజాగా డోప్ సాంగ్ ప్రాక్టీస్ వీడియో షేర్ చేశారు. అందులో సాంగ్ కోసం ఆమె ఎంత కష్టపడ్డారో క్లియర్ గా తెలుస్తోంది. చాలా హార్డ్ వర్క్ చేసినట్లు కనిపిస్తోంది. అభిమాని తల్లి ఆవేదన డోప్ సాంగ్ షూటింగ్ 13 రోజులు జరిగిందని తెలిపారు కియారా. ఆ పాట షూట్ తో మూవీ చిత్రీకరణ మొదలు పెట్టినట్లు చెప్పారు. డిస్నీ ల్యాండ్ లో ఉన్నట్లు అనిపించేలా సెట్ లో 13 రోజుల పాటు సినిమా పాటను చిత్రీకరించడం తన కెరీర్ లో ఇదే మొదటి సారిని తెలిపారు. సాంగ్ ను కంపోజ్ చేసిన జానీ మాస్టర్ పై ప్రశంసలు కురిపించారు. "సాంగ్ అంతా కొత్త స్టైల్ డ్యాన్స్ తో ఉంటుంది. అది డబ్ స్టెప్/క్లాసికల్/రోబోటిక్/హిప్ హాప్ లో ఏది అనేది కామెంట్స్ లో చెప్పండి. చాలా ప్రతిభావంతులైన, నాకు తెలిసిన అత్యుత్తమ డ్యాన్సర్లలో ఒకరైన చరణ్ తో స్టెప్పులు వేయడం ఎల్లప్పుడూ సరదాగా ఉంటుంది.






# పుష్ప 3 ఉంది..

"పుష్ప చిత్రాలు ఇంత అద్భుతంగా రావడానికి బన్నీ మీదున్న ప్రేమే కారణం. మరో మూడేళ్లు సమయం ఇస్తే పుష్ప -3 కూడా తీస్తాను" అని సోమవారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో సుకుమార్ అన్నారు. అయితే పుష్ప 3 కూడా ఉంటుందనే విషయం చాన్నాళు ్గా వైరల్ అవుతోంది. అది నిజం చేస్తూ, తాజాగా ఓ ఫొటో బయటకు వచ్చింది. ఈ సినిమాకు సౌండ్ ఇంజినీర్గా ఆస్కార్ అవార్డు విజేత రసూల్ పూకోట్టి పని చేశారు. ఆయన తన టీమ్తో కలిసి దిగిన ఫొటో వెనుక 'పుష్ప3' టైటిల్ ఉంది. అందులో 'పుష్ప3: ది ర్యాంపేజ్'అని ఉండటంతో పార్ట్-2 చివరిలో మూడో భాగానికి సంబంధించిన హింట్స్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన 'పుష్ప2: ది రూల్' ఈ నెల 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.'పుష్ప3'కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు కొన్నాళ్ల కింద ట్రెండ్ అయ్యాయి. 'పార్ట్3' ఉంటుందని బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా అల్లు అర్జున్ కూడా స్పష్టం చేశారు. అయితే, 'పుష్ప2' క్లైమాక్స్లో 'పార్ట్-3'కి లీడ్ ఇస్తూ కొన్ని సన్నివేశాలను చూపిస్తారట. 'పుష్ప3' కచ్చితంగా ఉంటుందని చిత్ర సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అయితే, రెండో భాగం పూర్తయిన వెంటనే మాత్రం అది పట్టాలెక్కదని అంటున్నారు. రెండు, మూడేళ్ల తర్వాతే 'పార్ట్3'కి అవకాశం ఉందని చెబుతున్నారు.



# బ్లాక్ డే

తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనెగల్ ఈరోజు సాయంత్రం మృతి చెందారు.

భారతీయ సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనెగల్ ఈరోజు సాయంత్రం మృతి చెందారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంకుర్, భూమిక, నిషాంత్, కలుగ్, మంతన్ సహా ఎన్నో సినిమాలను తెరకెక్కించారు. 1934లో డిసెంబర్ 14న హైదరాబాదు తిరుమలగిరిలో జన్మించిన ఆయనను పద్మశ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే సహా పలు అవార్డులు వరించాయి..

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986